http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

సోమవారం 21 జూలై 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## తప్పుడు ప్రచారం తగదు

- పాశ్చాత్య మీడియాకు కేంద్ర మంత్రి చురకలు
- విమాన ప్రమాదంపై తుది నివేదిక రాకుండానే వ్యాఖ్యలు చేయడం మంచి పని కాదు
- ఏఏఐబీపై నాకు నమ్మకం ఉంది. బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని డీకోడ్ చేయడంలో ఏఏఐబీ అసాధారణ ప్రతిభ చూపించింది
- దర్యాప్తుపై తుది నివేదిక రాకుండా ఎవరూ ఎలాంటి నిర్ధారణకు రావద్దు’

# వరంగల్‌కు వరాల జల్లు



- వరంగల్‌లో క్రికెట్ స్టేడియం...
- సీఎం రేవంత్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యేలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు
- యంగ్ స్పోర్ట్స్ స్కూల్ ప్రస్తావన తెచ్చిన శాసనసభ్యులు
- సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్

వరంగల్‌కు సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. వరంగల్‌కు క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. వరంగల్ అభివృద్ధిపై ఎమ్మెల్యేలు అడిగిన స్పోర్ట్స్ స్కూల్, క్రికెట్ స్టేడియంను తక్షణమే మంజూరు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. దీనిపై నేతలు తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. వరంగల్ జిల్లాలో ఆధునిక క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం - మిగతా3లో



## నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి నష్టం జరగవద్దు

- దేశానికి జాతీయ భాష అవసరం లేదు
- హిందీ భాషా రగడపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు
- జైపూర్ లో ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్
- హిందీ జాతీయ భాష కాదని, దేశంలో అనేక అధికార భాషలున్నాయని వెల్లడి
- హిందీని బలవంతంగా రుద్దుతామంటే కుదరదని స్పష్టీకరణ



## ‘ఆ టైమ్‌లో కిటికీలు తెరిచే ఉంచొచ్చు’

- విమాన ప్రయాణికులకు డీజీసీఏ వరం
- ల్యాండింగ్, టేకాఫ్ సమయంలో కిటికీలో నుంచి బయటకు చూడాలనే ప్రయాణికుల ఆశ నెరవేరనున్నది
- విమానాశ్రయాలలో గ్రౌండ్ లేదా ఏరియల్ ఫోటోగ్రఫీపై నిషేధం కొనసాగుతుంది

## నేను డీకే పేరు చెప్పాలా? మీరు నాకు సూచిస్తారా?

సీఎం సిద్ధరామయ్య అసహనం

## సింహవాహిని అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

- గోల్కొండలో మొదలైన ఉత్సవాలు, సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల వరకు జరుగుతున్నాయి
- బోనాలు ప్రశాంతంగా అత్యంత భక్తి భావంతో కొనసాగుతున్నాయి
- దాదాపు రూ.1290 కోట్లతో దేవాదాయ శాఖకు నిధులు విడుదల చేశామని వెల్లడి



హైదరాబాద్

బోనాలు తెలంగాణ సంస్కృతిలో అనాదిగా కొనసాగుతూ వస్తున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. గోల్కొండలో మొదలైన ఉత్సవాలు, సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల వరకు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఆదివారం లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారిని మల్లు భట్టి విక్రమార్క దర్శించుకున్నారు. అమ్మవారికి మంత్రులు మల్లు భట్టి విక్రమార్క - మిగతా3లో



## ఆదిత్య ఠాకరే, ఫడ్నవిస్ మంతనాలు ఊపందుకున్న ఊహాగానాలు

- తాజాగా ఉద్ధవ్ ఠాక్రే, సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ మళ్లీ కలుస్తారనే ఊహాగానాలకు తెర
- శివసేన (యూబీటీ) నేత ఆదిత్య ఠాక్రే, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ముంబైలోని ఓ హోటల్‌లో కలుసుకున్నట్టు సమాచారం

## చదువు ఒక్కటే కాదు ఆటపాటలకూ మార్కులు!

- ఇక 360 డిగ్రీల ప్రోగ్రెస్ కార్డు!!
- జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా సమగ్ర అభివృద్ధి పత్రం
- విద్యార్థుల స్థాయి చదువుల్లోనే కాదు క్రీడల్లోనూ
- 24 లక్షల మంది విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు పంచేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధం




హైదరాబాద్

హోలి స్టిక్ ప్రోగ్రెస్ కార్డు. తెలంగాణ పాఠశాల విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి చదువుతున్న సుమారు 24 లక్షల మంది విద్యార్థులకు దీన్ని అందజేసేందుకు రంగం సిద్ధమవుతోంది. విద్యార్థుల స్థాయి చదువుల్లోనే కాదు, క్రీడలు వంటి వాటిలో వారి ప్రతిభ, కుటుంబం, ఆరోగ్యం, వారి లక్ష్యాలు ఇలా సమగ్ర వివరాలను ఈ కార్డులో పొందుపరుస్తారు. దీనిలో 8 నుంచి 10 పేజీలు ఉంటాయి. దీని నమూనాను రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్టీ) రూపొందిస్తోంది. దీనిని వచ్చే నెల చివరికల్లా అందించాలని విద్యాశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. శక్తి సామర్థ్యాలు అంచనా వేసే సమగ్ర ప్రగతి పత్రం : విద్యార్థులు పరీక్షల్లో తెచ్చుకునే మార్కులనే ఇంతవరకూ పరిగణలోకి తీసుకునే వారు. ఇకపై వారి శక్తిసామర్థ్యాలు అంచనా వేసేందుకు 360 డిగ్రీల కోణంలో పరిశీలించి, వారి ప్రగతి కార్డును రూపొందించాలని జాతీయ నూతన విద్యావిధనం-2020 సిఫారసు చేసింది. విద్యార్థుల్లో కొందరు చదువుల్లో ముందుండవచ్చు, మరికొందరికి క్రీడలు, - మిగతా3లో

## పార్టీ కన్నా దేశమే ముఖ్యం’



- మా పార్టీని ఇష్టపడే వారి కోసమే కాకుండా, భారతీయులందరి కోసం మాట్లాడతాను.
- ఎవరైనా సరే పార్టీ ప్రయోజనాల కన్నా దేశానికే ప్రాధాన్యత ఇవ్వాలి
- జాతీయ ఐక్యత అనేది రాజకీయ వైరాన్ని అధిగమించాలి
- ‘దేశం ప్రమాదంలో ఉన్నప్పుడు విభేదాలను పక్కన పెట్టి, భారతదేశం కోసం పనిచేయాలి
- అప్పుడే మనమంతా శాంతియుతంగా జీవించగలం
- కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్

## జస్టిస్ యశ్వంత్ వర్మ తొలగింపునకు ముహూర్తం ఖరారు?



- సమావేశాల ప్రారంభానికి ఒక రోజు ముందే జస్టిస్ యశ్వంత్ వర్మను అభిశంసన ద్వారా తొలగించే ప్రక్రియపై 100 మంది పార్లమెంట్ సభ్యులు సంతకాలు
- ఇంట్లో కాలిన నోట్ల కట్టలు.. విచారణకు సుప్రీం

# జస్టిస్ యశ్వంత్ వర్మ తొలగింపునకు ముహూర్తం ఖరారు?



**న్యూఢిల్లీ:** కాలిన నోట్ల కట్టల వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మకు పదవి నుంచి ఉద్వాసన పలికే సమయం ఆసన్నమైంది. రేపటి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సమావేశాల ప్రారంభానికి ఒక రోజు ముందే జస్టిస్ యశ్వంత్ వర్మను అభిశంసన ద్వారా తొలగించే ప్రక్రియపై 100 మంది పార్లమెంట్ సభ్యులు సంతకాలు పెట్టినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అధికారికంగా ప్రకటించారు.

### ఇంట్లో కాలిన నోట్ల కట్టలు.. విచారణకు సుప్రీం

ఈ ఏడాది మార్చి నెలలో జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున కాలిన నోట్ల కట్టలు వెలుగులోకి వచ్చాయి. దీంతో జస్టిస్ వర్మపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇదే అంశంపై సుప్రీం కోర్టు త్రిసభ్య కమిటీతో విచారణ చేపట్టింది. ఈ విచారణలో కాలిన నోట్ల కట్టలు జస్టిస్ యశ్వంత్ వర్మవేనన్న సాక్షులు,ఆధారాలు వెలుగులోకి వచ్చాయి.

### అభిశంసన చర్యలు

వీటిని పరిగణలోకి తీసుకున్న అత్యున్నత న్యాయస్థానం నియమించిన త్రిసభ్య కమిటీ సైతం జస్టిస్ వర్మను అభిశంసన ద్వారా తొలగించాలని సిఫారసు చేసింది. త్రిసభ్య కమిటీ నిర్ణయాన్ని తప్పుబట్టిన జస్టిస్‌వర్మ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కమిటీ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలని అత్యున్నత న్యాయ స్థానంలో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. అలాగే తనపై అభిశంసన చర్యలు ప్రారంభించాలంటూ అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా చేసిన సిఫార్సులను సైతం సవాలు చేశారు.

### త్రిసభ్య కమిటీ రిపోర్టుపై సవాలు

నోట్ల కట్టల వ్యవహారంలో తన వాదన పూర్తిగా వినకుండానే నివేదిక రూపొందించారని అంతర్గత ఎంక్వైరీ కమిటీ తీరును ఆయన తప్పుపట్టారు. ఈ దర్యాప్తులో లోపాలు ఉన్నాయని స్పష్టం చేశారు. తనకు వ్యతిరేకంగా బలమైన సాక్ష్యాధారాలు కమిటీకి లభించలేదన్నారు.

### ఏకమైన అధికార,ప్రతి పక్షాలు

తనను దోషిగా తేల్చాలన్న ముందస్తు వ్యూహంతోనే నివేదిక సిద్ధంగా చేశారని విమర్శించారు. తనపై దర్యాప్తు ప్రక్రియ మొత్తం రాజ్యాంగవిరుద్ధంగా సాగిందని, తన ప్రాథమిక హక్కులు ఉల్లంఘనకు గురయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు. నివేదికపై తాను అధికారికంగా స్పందించకముందే దాన్ని మీడియాకు లీక్ చేశానని, తన ప్రతిష్టను దెబ్బతీయాలన్న కుట్ర జరిగిందని జస్టిస్ వర్మ మండిపడ్డారు. అందుకే ఈ నివేదికను రద్దు చేయాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. అయినప్పటికీ జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టేందుకు అధికార,ప్రతి పక్షాలు ఏకమయ్యాయి.

### అభిశంసన తీర్మానం ద్వారా

భారత రాజ్యాంగం ప్రకారం.. అవినీతి ఆరోపణల ఆధారంగా రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా మాత్రమే సుప్రీంకోర్టు న్యాయమూర్తిని పదవి నుండి తొలగించవచ్చు.అటువంటి ఘటనల్లో అభిశంసన తీర్మానాన్ని రాజ్యసభలో కనీసం 50 మంది సభ్యుల మద్దతు లేదంటే లోక్‌సభలో కనీసం 100 మంది సభ్యుల మద్దతు ఉంటేనే ఆమోదిస్తారు. ఈ తీర్మానాన్ని ఆమోదించడానికి సభలోని మూడింట రెండు వంతుల ఎంపీల మద్దతు అవసరం.

### మంత్రి కిరణ్ రిజిజు ఏమన్నారంటే?

ఇప్పుడు ఇదే పద్దతిలో జస్టిస్ వర్మ తొలగింపునకు అధికార,ప్రతిపక్ష లోక్ సభ,రాజ్య సభ సభ్యులు సంతకాలు పెట్టారు. న్యాయవ్యవస్థలో అవినీతి అనేది చాలా సున్నితమైన విషయం. ఈ అంశంపై అన్ని రాజకీయ పార్టీలు ఐక్యంగా ఉన్నాయి. వర్షాకాల సమావేశంలో జస్టిస్ యశ్వంత్ వర్మపై ప్రభుత్వం అభిశంసన తీర్మానాన్ని ప్రవేశ పెట్టనున్నాం' అని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు.

### అభిశంసన తీర్మానంలో అనూహ్య పరిణామం

ఈ అభిశంసన తీర్మానంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. పార్లమెంటు సమావేశాల్లో బీజేపీ, కాంగ్రెస్‌లు పరస్పరం విభేదిస్తుంటాయి. కానీ న్యాయవ్యవస్థలో అవినీతి వంటి సున్నితమైన అంశంపై పార్టీలకు అతీతంగా స్పందించడం, ప్రజాస్వామ్యానికి మద్దతుగా నిలుస్తూ.. 100 మంది ఎంపీలు అభిశంసన తీర్మానంపై సంతకాలు చేయడం, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో సహా 35 మంది కాంగ్రెస్ ఎంపీలు సైతం సంతాలు చేసినట్లు సమాచారం.

# తప్పుడు ప్రచారం తగదు



**న్యూఢిల్లీ:** అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాద ఘటనపై పాశ్చాత్య మీడియా కథనాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తప్పుపట్టారు. విమాన ప్రమాదంపై తుది నివేదిక రాకుండానే వ్యాఖ్యలు చేయడం మంచి పని కాదని సూచించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో హిండాన్ ఎయిర్‌పోర్ట్ నుంచి తొమ్మిది సిటీలకు ఇండిగో విమాన సర్వీసులను మంత్రి ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన తాజా వ్యాఖ్యలు చేశారు. 'ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనకు సంబంధించి తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఇప్పటికే పాశ్చాత్య మీడియా సంస్థలకు ఏఏఐబీ విజ్ఞప్తి చేసింది. అయినప్పటికీ స్వప్రయోజనాల కోసం తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారు. ఏఏఐబీపై నాకు నమ్మకం ఉంది. బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని డీకోడ్ చేయడంలో ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) అసాధారణ ప్రతిభ చూపించింది. దర్యాప్తుపై తుది నివేదిక రాకుండా ఎవరూ ఎలాంటి నిర్ధారణకు రావద్దు' అని మంత్రి పునరుద్ఘాటించారు. జూన్ 12న జరిగిన ఘోర దుర్ఘటనపై పైలట్ల తప్పదమే ముఖ్య కారణమన్న విధంగా వెస్ట్రన్ మీడియా కథనాలు వెలువరించింది. రెండు ఇంజన్లకూ వెళ్లే ఇంధనాన్ని కంట్రోల్ చేసే స్విచ్‌లను కెప్టెన్ ఆపేసినట్టు ఒక యూఎస్ అధికారిని ఉటంకిస్తూ వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రచురించింది. అయితే, ఈ కథనాన్ని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో తోసిపుచ్చింది. అంతర్జాతీయ మీడియాకు చెందిన కొందరు ఎలాంటి నిర్ధారణ లేకుండానే బాధ్యత లేని కథనాలు ప్రచురిస్తున్నారని, దర్యాప్తు కొనసాగుతుండగా ఇలాంటి కథనాలను వ్యాప్తి చేయడం సరికాదని పేర్కొంది. తుది నివేదిక వచ్చేంత వరకూ మీడియా సంస్థలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేసింది. బోయింగ్ 787-8 కుప్పకూలిన దుర్ఘటనలో విమానంలోని 241 మందితోపాటు కుప్పకూలిన ప్రదేశంలోని 19మంది మృతిచెందారు. భారతదేశ విమానయాన చరిత్రలోనే ఇది ఘోర దుర్ఘటనగా నిలిచింది.

# మళ్లీ మా నాన్నే సీఎం




**పాట్నా:** త్వరలో జరుగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని, తన తండ్రి నితీష్ కుమార్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని ఆయన కుమారుడు నిషాంత్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రానికి, ప్రజలకు నితీష్ ఎంతో చేశారని, ప్రజలు ఎన్డీయేను గెలిపించి మరోసారి ప్రజాసేవ చేసే అవకాశం ఆయన కల్పిస్తారని పాట్నాలో ఆదివారంనాడు మీడియాతో మాట్లాడుతూ నిషాంత్ చెప్పారు. 'మళ్లీ మా నాన్నగారే సీఎం అవుతారు. ప్రభుత్వాన్ని ఎన్డీయే ఏర్పాటు చేస్తుంది. మేము గట్టి మెజారిటీతో గెలుస్తాం. గత 20 ఏళ్లుగా ఆయన చేసిన సేవలు, పనులకు గుర్తింపుగా మరోసారి నితీష్ కుమార్‌ను భారీ మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారనే నమ్మకం నాకుంది' అని నిశాంత్ తెలిపారు.

### ఈ ఏడాది చివర్లో ఎన్నికలు

ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంగా సేవలందించిన 75 ఏళ్ల నితీష్ కుమార్ మరోసారి అధికారాన్ని ఆశిస్తున్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేలో జేడీయూ, చిరాగ్ పాశ్వాన్ లోక్ జనశక్తి పార్టీ భాగస్వామిగా ఉన్నాయి. ఈసారి నితీష్ కుమార్ ఇండియా కూటమి నుంచి గట్టిపోటీని ఎదుర్కొనే అవకాశం ఉంది. తేజస్వి యాదవ్ రాష్ట్రీయ జనతా దళ్, కాంగ్రెస్, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ, వామపక్షాలు ఇండియా కూటమిలో ఉన్నాయి. నితీష్ పాపురాలిటీ తగ్గుతోందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయేకు ఆయన సారథ్యం వహించక పోవచ్చని ప్రచారం జరుగుతోంది. అయితే బీహార్‌లో ఎన్డీయేకు నితీష్ సారథ్యం వహిస్తారని బీజేపీ స్పష్టత ఇచ్చింది. నితీష్ కుమార్ 2013లో ఎన్డీయేను విడిచిపెట్టి తన చిరకాల ప్రత్యర్థి లాలూ ప్రసాద్ యాదవ్‌తో చేతులు కలిపారు. 2017లో ఆర్జేడీని వీడి తిరిగి ఎన్డీయేలోకి వచ్చారు. 2022లో తిరిగి ఎన్డీయేతో తెగతెంపులు చేసుకుని ఆర్జేడీతో కలిసారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు మరోసారి ఆయన పీఎం మోదీ క్యాంపులోకి వచ్చిచేరారు.

# 'ఆ టైమ్‌లో కిటికీలు తెరిచే ఉంచొచ్చు'



**న్యూఢిల్లీ:** విమాన ప్రయాణికులకు ఆహ్లాదం కలిగించే వార్త ఇది. ల్యాండింగ్, టేకాఫ్ సమయంలో కిటికీలో నుంచి బయటకు చూడాలనే ప్రయాణికుల ఆశ నెరవేరనున్నది. భారత వైమానిక దళంలోని జాయింట్ యూజర్ ఎయిర్ పోర్ట్‌లలో (జేయూఏఎస్))విమానాలు టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో కిటికీ షేడ్స్‌ను మూసివేసి ఉంచాలనే నిబంధనను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)ఉపసంహరించుకుంది. అయితే, విమానాశ్రయాలలో గ్రౌండ్ లేదా ఏరియల్ ఫోటోగ్రఫీపై నిషేధం కొనసాగుతుంది. పలు భద్రతా కారణాల దృష్ట్యా గతంలో టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో కిటికీ షేడ్స్‌ను కిందికి ఉంచాలంటూ డీజీసీఏ అన్ని వాణిజ్య, చార్టర్, ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఆపరేటర్లకు సూచించింది. ఈ సూచన ముఖ్యంగా ఇండో-పాక్ సరిహద్దుకు సమీపంలో ఉన్న ఎయిర్‌బేస్‌లను ఉద్దేశించి చేశారు. ఇప్పుడు ఈ నియమాన్ని సడలించారు. అయితే ఫోటోలు, వీడియోలు తీయడంపై గల నిషేధం భద్రతా కారణాల దృష్ట్యా అలాగే కొనసాగనుంది. ప్రయాణికులు తమ ప్రయాణంలో ఫోటోలు లేదా వీడియోలు తీయకూడదని డీజీసీఏ కోరింది. భారత వైమానిక దళం సూచనల ప్రకారం, భద్రత దృష్ట్యా ఫోటోగ్రఫీపై నిషేధం చాలా ముఖ్యమైనదని డీజీసీఏ స్పష్టం చేసింది. టేకాఫ్, ల్యాండింగ్ లేదా విమానం రన్‌వేపై ఉన్నప్పుడు ప్రయాణికులను ఫోటోలు లేదా వీడియోలు తీయడానికి అనుమతించరు. ఈ నియమం ముఖ్యంగా జాయింట్ యూజర్ ఎయిర్‌పోర్ట్‌లు అని పిలిచే ఐఏఎఫ్ ఎయిర్‌బేస్‌లకు వర్తిస్తుంది. పౌర, సైనిక విమాన కార్యకలాపాలు ఈ విమానాశ్రయాలలో కొనసాగుతాయి. పఠాన్‌కోట్, శ్రీనగర్, ఆగ్రా, బరేలీ, గ్వాలియర్ తదితర ఎయిర్‌బేస్‌లలో ఫోటోగ్రఫీపై నిషేధం వర్తిస్తుంది.

## ఆదిత్య థాకరే, ఫడ్నవిస్ మంతనాలు
## ఊపందుకున్న ఊహాగానాలు



**ముంబై:** మహారాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు కొత్తమీ కాదు. ఠాక్రే సోదరులు కలుస్తారంటూ కొద్దికాలంగా చెలరేగుతున్న ఊహాగానాలు ఇటీవల ఒకే వేదికపై ఉద్ధవ్, రాజ్ ఠాక్రే కలుసుకోవడంతో తెరిపిన పడ్డాయి. అయితే తాజాగా ఉద్ధవ్ ఠాక్రే, సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ మళ్లీ కలుస్తారనే ఊహాగానాలకు తెరలేచింది. ఇందుకు బలం చేకూరుస్తూ ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. శివసేన (యూబీటీ) నేత ఆదిత్య ఠాక్రే, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ముంబైలోని ఓ హోటల్‌లో కలుసుకున్నట్టు సమాచారం. తొలుత ఆదిత్య ఠాక్రే శనివారం సాయంత్రం బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని సోఫిటెల్ హోటల్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత కొద్ది సేపటికి హోటల్‌కు ఫడ్నవిస్ వచ్చారు. అక్కడ ఇద్దరు నేతలు 'రహస్య' సమావేశం జరిపినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) మాత్రం ఫడ్నవిస్ హోటల్‌కు వెళ్లడం నిజమేనని, అయితే ఆయన ఆదిత్యను కలుసుకోలేదని తెలిపింది. వేర్వేరు కార్యక్రమాలకు కోసం వారిద్దరూ వచ్చారని, వారిమధ్య ఎలాంటి సమావేశం చోటుచేసుకోలేదని సీఎం కార్యాలయ అధికారి ఒకరు తెలిపారు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవిస్‌తో ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్‌సీపీ పొత్తు ఉంది. ఉద్ధవ్ ఠాక్రే శివసేన (యూబీటీ) విపక్ష మహా వికాస్ అఘాడిలో భాగంగా శరద్‌పవార్ ఎన్‌సీపీ, కాంగ్రెస్‌తో పొత్తు కలిగి ఉంది. కాగా, శనివారం సాయంత్రం ఆదిత్య ఠాక్రే, ఫడ్నవిస్ సమావేశం కావడం యాదృచ్ఛికం కాకపోవచ్చని పలువురు శివసేన (యూబీటీ), బీజేపీ నేతలు అభిప్రాయపడ్డారు. బీజేపీ, శివసేన (యూబీటీ) తిరిగి చేతులు కలిపితే అది ఆశ్చర్యకరమైన పరిణామం కాదనీ, 2019లోనూ ఈ పరిణామం జరిగిందని ఎన్‌సీపీ-ఎస్పీ నేత ప్రశాంత్ జగ్‌తప్ తెలిపారు. మహారాష్ట్రలో ఏదైనా జరగవచ్చని, 2019 తర్వాత కూడా అనేక అనూహ్య పరిణామాలను చూశామని చెప్పారు. రెండు పార్టీలు తిరిగి కలవాలని నిర్ణయిస్తే మహారాష్ట్ర ప్రజలు ఆశ్చర్యపోయేదేమీ ఉండదన్నారు. అయితే, శివసేన (యూబీటీ) వర్గం మహా వికాస్ అఘాడితోనే ఉండొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. లేదంటే ప్రజలను వంచించినట్టు అవుతుందని అభిప్రాయపడ్డారు.

### ఫడ్నవిస్ ఆహ్వానం

ఈ వారం ప్రారంభంలో శాసన మండలిలో అంబాదాస్ దాన్వే ఫేర్‌ఫెల్ సందర్భంగా దేవేంద్ర ఫడ్నవిస్ సైతం ఉద్ధవ్ తమ వైపు వస్తే స్వాగతిస్తామని అన్నారు. 2029 వరకూ తాము అక్కడకు (విపక్షం వైపు) వెళ్లే అవకాశం లేదని, ఉద్ధవ్ ఈవైపు (అధికార పక్షం) వచ్చే విషయం ఆలోచించుకోవచ్చని అన్నారు.

## నేను డీకే పేరు చెప్పాలా?
## మీరు నాకు సూచిస్తారా?



కర్ణాటక సీఎం మార్పు అంశంపై గత కొన్ని రోజులుగా జోరుగా చర్చ నడుస్తోంది. సీఎం సిద్ధరామయ్యను మార్చే అవకాశం ఉందని, ఆ స్థానంలో డీకే శివకుమార్‌కు అవకాశం కల్పించడానికి రంగం సిద్ధమైందంటూ మీడియాలో ప్రచారం ఊపందుకుంది. అయితే దీనిపై సిద్ధరామయ్య కానీ, డీకే శివ కుమార్ కానీ ఇప్పటివరకూ ఎటువంటి ప్రకటన చేయలేదు. అయితే నిన్న (శనివారం, జూలై 19వ తేదీన) మైసూర్ జిల్లాలో జరిగిన పార్టీ ఈవెంట్‌లో ప్రభుత్వంలో నెలకొన్న అసంతృప్తిని సీఎం సిద్ధరామయ్య బహిరంగంగానే వెళ్లగక్కారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన ప్రసంగంలో ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ పేరును పేర్కొనాలనే సూచనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ విజయాలను కీర్తించే క్రమంలో కొత్త ప్రాజెక్టులను ప్రకటించడంలో భాగంగా ఏర్పాటు చేసిన 'సాధన సమావేశం'లో సీఎం సిద్ధరామయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా హాజరయ్యారు,. అయితే అత్యవసరంగా ఆయన బెంగళూరు బయల్దేరాల్సి ఉండటంతో వేదిక పైనుంచి ఉన్నపళంగా వెళ్లిపోయారు. అయితే సిద్ధరామయ్య ప్రసంగానికి సిద్ధమైన క్రమంలో పార్టీ ముఖ్యులను పరిచయం చేసే క్రమంలో డీకే పేరు ప్రస్తావించలేదు. అయితే డీకే, డీకే, డీకే అంటూ సభకు వచ్చిన జనం నుంచి స్పందన వచ్చింది. దీనిపై సిద్ధరామయ్యలో కోపం కట్టలు తెంచుకుంది. అదే సమయంలో డీకే పేరును మరిచిపోయారనే ఉద్దేశంతో కాంగ్రెస్‌కు చెందిన ఒక న్యాయవాది.. ఆ విషయాన్ని ఆయనకు తెలియజేసే ప్రయత్నం చేశారు. దీంతో సిద్ధరామయ్యకు కోపం మరింత ఎక్కువవైంది. ' డీకే శివకుమార్ ఇక్కడ లేరు.. అవునా.. కాదా.. దయచేసి మీరు వెళ్లి కూర్చోండి. మీరు ఏ తరహా న్యాయవాది' అంటూ కాస్త స్వరం పెంచి మరీ సిద్ధరామయ్య అనడంతో ఇది పార్టీలోని, ప్రభుత్వంలో అంతర్గత లుకలుకల్ని బయటపెట్టింది.

## పార్టీ కన్నా దేశమే ముఖ్యం'



తిరువనంతపురం: 'నేను భారతదేశం గురించి మాట్లాడేటప్పుడు, మా పార్టీని ఇష్టపడే వారి కోసమే కాకుండా, భారతీయులందరి కోసం మాట్లాడతాను. ఎవరైనా సరే పార్టీ ప్రయోజనాల కన్నా దేశానికే ప్రాధాన్యత ఇవ్వాలని' కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ పిలుపునిచ్చారు. ఇందుకు ఉదాహరణగా దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను వ్యాఖ్యలను గుర్తుచేస్తూ, 'భారతదేశమే నశించిపోతే ఇక ఎవరు బతుకుతారు?' అని ప్రశ్నించారు. జాతీయ ఐక్యత అనేది రాజకీయ వైరాన్ని అధిగమించాలని థరూర్ పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో ముఖ్యంగా పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత, కాంగ్రెస్ చేపడుతున్న దౌత్యపరమైన ప్రచారం, జాతీయవాద వైఖరిపై వస్తున్న విమర్శల నేపథ్యంలో శశి థరూర్ ఈ విధంగా వ్యాఖ్యానించారు. తిరువనంతపురంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎంపీ శశిథరూర్ మాట్లాడుతూ 'దేశం ప్రమాదంలో ఉన్నప్పుడు విభేదాలను పక్కన పెట్టి, భారతదేశం కోసం పనిచేయాలి. అప్పుడే మనమంతా శాంతియుతంగా జీవించగలం. నా దృష్టిలో దేశానికే ?తొలి ప్రాధాన్యత.. పార్టీలన్నీ దేశాన్ని మెరుగుపరచడానికి గల సాధనాలు. ఏ పార్టీకి చెందినవారైనా, ఆ పార్టీకి అనుగుణమైన మార్గంలో నడుచుకుంటూ మెరుగైన భారతదేశాన్ని రూపొందించేందుకు కృషిచేయాలి' అని అన్నారు. శశిథరూర్ తనపై వచ్చిన విమర్శలను తిప్పికొడుతూ ఈ విధమైన వ్యాఖ్యానాలు చేశారు. పహల్గామ్ దాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాక్ ఉగ్రవాద సంబంధాలు, భారత వైఖరిని అమెరికా వంటి దేశాలకు తెలియజేసేందుకు ఏర్పాటైన అఖిలపక్ష ప్రతినిధి బృందానికి శశిథరూర్ నాయకత్వం వహించారు. ఈ సమయంలో ఆయన ప్రసంగాలపై పలు విమర్శలు వచ్చాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పరోక్షంగా థరూర్‌ను లక్ష్యంగా చేసుకుని, కాంగ్రెస్ పార్టీ దేశానికే ప్రాధాన్యతనిస్తుందని, అయితే కొందరు ముందు ప్రధాని మోదీ, తరువాత దేశం అనే విధంగా వ్యాఖ్యానిస్తున్నారని ఆరోపించారు.

# చిట్ చాట్ చిటపటలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాలకు చిట్‌చాట్ మంటలు అంటుకున్నాయి. గంజాయ్ బ్యాచ్ అంటూ అధికారపక్షం విపక్షాన్ని టార్గెట్ చేస్తుంటే? డైవర్ట్ రాజకీయాలు అస్సలొద్దు. దమ్ముంటే నిరూపించూ అంటూ విపక్షం అధికార పార్టీకి సవాల్ విసురుతోంది. అసలే తెలంగాణ రాజకీయాలు బనకచర్ల ఇష్యూతో భగభగ మండుతున్నాయి. ఇప్పుడు అగ్నికి ఆజ్యం అన్నట్లుగా చిట్‌చాట్ చిటపటలు కూడా అంటుకున్నాయి. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో మాజీ మంత్రి కేటీఆర్ ను గంజాయి బ్యాచ్‌తో పోల్చడంతో వివాదం రాజుకుంది.కేటీఆర్ చుట్టూ ఉండే వాళ్లు డ్రగ్స్ తీసుకుంటారని, అతని మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం దుమారం రేపింది. కేటీఆర్ స్నేహితుడు కేదార్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకొని చనిపోయాడని, దానికి సంబంధించిన ఫోరెన్సిక్ నివేదికను కూడా తెప్పించినట్లు రేవంత్ చెప్పడంతో తెలంగాణ రాజకీయాల్లో అలజడి రేగింది. అంతేకాదు లోకేష్‌ను ఖఖీ ఎందుకు రహస్యంగా కలిశారో చెప్పాలన్నారు రేవంత్. అర్ధరాత్రి లోకేష్‌తో డిన్నర్ మీటింగ్‌లు ఎందుకు చేశారని సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ వెళ్లడం తప్పా అని ప్రశ్నించారు రేవంత్మరోవైపు రేవంత్ రెడ్డి చిట్ చాట్ మాటలపై బీఆర్ఎస్ మండిపడింది. గంజాయి బ్యాచ్ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ సవాల్ విసిరారు కేటీఆర్. డ్రగ్స్ కేసులు ఉంటే చూపించాలని, లై డిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధమన్నారు కేటీఆర్. గతంలోతాను చేసిన వైట్ చాలెంజ్‌కు..రేవంతే పారిపోయాడని? అసత్య ఆరోపణలతో రేవంత్ ప్రజాసమస్యలను డైవర్ట్ చేస్తున్నారని ఆరోపించారు కేటీఆర్మరోవైపు మాజీ మంత్రి హరీష్ రావు రేవంత్ రెడ్డి చిట్‌చాట్ వ్యాఖ్యలపై తీవ్రంగా ధ్వజమెత్తారు. రేవంత్ బూతులతో ఢిల్లీ కాలుష్యం పెరిగిందని, కేటీఆర్ రాష్ట్ర




గౌరవాన్ని అంతర్జాతీయంగా పెంచితే..సీఎం రేవంత్ బ్యాగ్‌లు మోసి తెలంగాణ పరువు తీసారంటూ విమర్శించారు. రేవంత్‌కు కంపల్సివ్ లై సిండ్రోమ్ ఉందని, రహస్య మంతనాలు రేవంత్‌కే సాధ్యమని విమర్శించారు. రేవంత్ బనకచర్లపై అడ్డంగా దొరికిపోయాడని, చర్చ జరిగిందని కేంద్ర మంత్రి నిమ్మల చెబుతుంటే? రేవంత్ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు హరీశ్.రేవంత్ రెడ్డి చిట్‌చాట్ మంటలు తెలుగు రాష్ట్రాల రాజకీయాలను మరింత హీటెక్కించాయి. కేటీఆర్, లోకేష్ రహస్య సమావేశాల ఆరోపణలు బీఆర్ఎస్, టీడీపీ మధ్య సంబంధాలను హైలెట్ చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుండగా? బనకచర్లపై తెలంగాణ సమాజాన్ని రేవంత్ తప్పుదోవ పట్టించేప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ రివర్స్ అటాక్‌కు దిగుతోంది. మొత్తానికి చిట్‌చాట్ రగడ తెలంగాణ రాజకీయాలను షేక్ చేస్తోంది.

## తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడినిచ్చే పంట

# రైతులకు ఉచితంగా మొక్కలు సరఫరా

మారుతున్న కాలానికి అనుగుణంగా రైతన్నలు దీర్ఘకాలికంగా ఆదాయాన్నిచ్చే పంటల సాగుపై దృష్టి సారిస్తున్నారు. అందుకనుగుణంగా వ్యవసాయ అధికారులు సరికొత్త వంగడాలను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. వెదురు మొక్కల్లో కొత్త రకం వంగడాలను (విత్తనాలు) అందుబాటులోకి తెచ్చి సీవోఈ (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఫర్ ఫ్రూట్స్) సిద్ధం చేసింది. తక్కువ కాలంలోనే ఏళ్ల తరబడి ఆదాయాన్ని అందించే మొక్కలను రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా సరఫరా చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

త్రిపుర నుంచి విత్తనాలు : తెలంగాణ రాష్ట్ర ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు కొత్త రకం వెదురు మొక్కలను అందించాలని సర్కారు నిర్ణయించింది. ఇందుకోసం త్రిపుర రాష్ట్రం నుంచి శాస్త్రవేత్తల రిసెర్చ్? అనంతరం వెదురు వంగడాలను ఉద్యాన శాఖ అధికారులు తీసుకువచ్చారు. మొక్కలను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రైతులకు ఎటువంటి చింతాలేకుండా ఉచితంగా సరఫరా చేయాలని అధికారులు నిర్ణయించారు. కావాలనుకునే రైతులు ఆయా జిల్లాలకు చెందిన ఉద్యానవన శాఖ అధికారులతో ధ్రువీకరణ పత్రం తీసుకొని రావాల్సి ఉంటుందని ఉద్యాన శాఖ అధికారి ఆశిష్ వెల్లడించారు. వీటి పంపిణీ వచ్చే నెల ఆగస్టులో ఉంటుందని తెలిపారు. మొదటి మూడు సంవత్సరాల పాటు అంతర పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.

"వెదురు మొక్కల కొత్త రకాలతో ఎన్నో రకాల



ప్రయోజనాలున్నాయి. ఒక్కో చెట్టు నుంచి ప్రతి సంవత్సరం 5 వరకు కొత్త కర్రలు (బొంగులు) వస్తాయి. ఎత్తు 25 అడుగుల వరకు ఉంటుంది. కర్ర మధ్యలో రంధ్రాలు ఉండవు. ఎటువంటి ముళ్లు ఉండవు. బుట్టల అల్లిక, అగర్ బత్తుల తయారీ, ఫర్నీచర్ తయారీ, విద్యుత్తు ఉత్పత్తి తదితర వంటి వాటిలో వీటిని ఉపయోగిస్తారు. రైతుకు నిరంతరం ఆదాయాన్ని సమకూర్చే వనరుగా వెదురు వ్యవసాయం మారుతుంది. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే ఆదాయం ఉంటుంది"

# ఇక సర్కారు బడుల్లో నో బ్యాక్ బెంచ్!

తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లోని తరగతి గదుల్లో ఇక బ్యాక్ బెంచ్‌లు కనిపించవు. 'యూ'ఆకారంలో బెంచీలను అమర్చి వినూత్నంగా విద్యాబోధన చేపట్టేందుకు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ సిద్ధమైంది. ఇటీవల వినేశ్ విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన మలయాళ సినిమా 'స్థానార్థి శ్రీకుట్టన్' క్లైమాక్స్' సీన్ స్ఫూర్తితో తొలుత ప్రయోగాత్మకంగా కేరళలోని కొల్లం జిల్లాలోని రామవిలాసం ఒకేషనల్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో అక్కడి అధికారులు ఈ

ఈ విధానం సత్ఫలితాలిచ్చినట్లుగా అధికారులు గుర్తించారు. కేరళతోపాటు ఒడిశా, పంజాబ్, తమిళనాడుల్లోని పలు పాఠశాలల తరగతి గదుల్లో కూడా విజయవంతంగా యూ ఆకారపు బెంచీల అమరిక విధానం అమలవుతున్న తీరు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ నేపథ్యంలో ఇటీవల హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి సికింద్రాబాద్ బోయనపల్లిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఒక తరగతి గదిలోని బెంచీ లను 'యూ'ఆకారంలో ఏర్పాటు చేయించారు. మధ్యలో టీచర్ నిలబడి పాఠాలు చెప్పే విధానాన్ని పరిశీలించారు. ఆ తర్వాత విద్యార్థులతో కూడా ముచ్చటించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇక అన్ని సర్కారు పాఠశాలలో యూ ఆకారంలో బెంచీలు ఏర్పాటు చేసి విద్యాబోధన జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.

**సంప్రదాయ పద్ధతికి భిన్నంగా..**

సాధారణంగా బ్యాక్ బెంచ్ అనే పదం వినగానే సరిగ్గా చదవని పిల్లలు అందులో కూర్చుంటారన్న భావన అందరి మదిని తడుతుంది. అయితే వెనుక బెంచీల్లో ఉన్న విద్యార్థులు తక్కువ శ్రద్ధ, ముందు భాగంలో ఉన్నవారు ఎక్కువ శ్రద్ధ కనబర్చడంతోపాటు పాఠ్యాంశాలను సరిగ్గా అర్థం చేసుకోవడంలో కూడా వ్యత్యాసం ఉందని అధికారులు గుర్తించారు. యూ టైప్ సిట్టింగ్‌లో టీచర్ సందేహాలను



నివృత్తిలో వ్యక్తిగత శ్రద్ధ సాధ్యమవుతోందనే అంచనా అధికారుల్లో ఉంది. ఇది విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, అభ్యాస ప్రక్రియలో చురుగ్గా పాల్గొనేలా చేస్తుందని భావిస్తున్నారు. ఇది విద్యార్థి కేంద్రీకృత అభ్యాసానికి ప్రాధాన్యతనిస్తుందని, విద్యార్థులందరూ ఒకే స్థాయిలో అభ్యసన ప్రక్రియలో పాలుపంచుకోవడానికి అవకాశం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

**ఇంటరాక్టివ్ లెర్నింగ్..**

ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి వృత్తాకార, సెమీ%-%వృత్తాకార తరగతి గది అమరికలు కొన్ని అభివృద్ధి చెందిన దేశాల్లో, ముఖ్యంగా ఇంటరాక్టివ్ లెర్నింగ్‌కు ప్రాధాన్యతనిచ్చే విద్యాసంస్థల్లో అమలులో ఉన్నాయి. ఫిన్‌లాండ్ వంటి దేశాలు విద్యార్థుల మధ్య పరస్పర చర్చలను ప్రోత్సహించడానికి ఇలాంటి అమరికలను ఉపయోగిస్తాయి. యూ%-%టైప్ అమరిక అనేది కేవలం కూర్చునే విధానాన్ని మార్చడం మాత్రమే కాకుండా, సమగ్రమైన సమానమైన విద్యావ్యవస్థను రూపొందించడంలో ఒక ముఖ్యమైన అడుగు అని అధికారులు భావిస్తున్నారు.

## వరంగల్‌కు వరాల జల్లు

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం జరిగిన సమావేశంలో యంగ్ స్పోర్ట్స్ స్కూల్ స్థాపనతో పాటు స్టేడియం అంశంపై ప్రధానంగా చర్చించారు. ఈ మేరకు సీఎంకు వినతిపత్రం సమర్పించారు. అందుకు సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, క్రీడా మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, విదేశీ పెట్టుబడులను ఆకర్షించినందుకు ఎమ్మెల్యేలు సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## సింహవాహిని అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మల్లు భట్టి విక్రమార్కని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. బోనాలు ప్రశాంతంగా అత్యంత భక్తి భావంతో కొనసాగుతున్నాయని తెలిపారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి రాష్ట్ర ప్రజలను చల్లగా చూడమని వేడుకున్నానని అన్నారు. దాదాపు రూ.1290 కోట్లతో దేవాదాయ శాఖకు నిధులు విడుదల చేశామని వెల్లడించారు. రూ.20 కోట్ల నిధులు హైదరాబాద్‌లో బోనాల కోసం విడుదల చేశామని ప్రకటించారు. ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. మహంకాళి అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

**అమ్మవారి దర్శించుకున్న ప్రముఖులు**

సింహవాహిని మహంకాళి అమ్మవారి దర్శనం కోసం పలువురు ప్రముఖులు క్యూ కడుతున్నారు. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ కవిత, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన దర్శించుకున్నారు.

**లాల్ దర్వాజా బోనాల ఉత్సవాల్లో మొదటిసారి పాల్గొన్నా:మంత్రి వాకాటి శ్రీహరి**

లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాల ఉత్సవాల్లో మొదటిసారి పాల్గొన్నానని మంత్రి వాకాటి శ్రీహరి తెలిపారు. అమ్మవారి దయతో అందరూ సుభిక్షంగా ఉండాలని, తెలంగాణ ప్రభుత్వానికి అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని మంత్రి వాకాటి శ్రీహరి కోరుకున్నారు.

**అమ్మవారికి బోనం సమర్పించిన ఎమ్మెల్సీ కవిత**

అమ్మవారి బోనాల జాతరలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. అమ్మవారికి బోనం సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వచనాలు తీసుకున్నారు కవిత. తెలంగాణ ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. సుమారు 117 సంవత్సరాల చరిత్ర అమ్మవారికి ఉందని తెలిపారు. అమ్మవారి దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్సీ కవిత కోరుకున్నారు.

## చదువు ఒక్కటే కాదు - ఆటపాటలకూ మార్కులు!

-మొదటిపేజీ తరువాయి

సంగీతం, నాట్యం, ప్రసంగం వంటివాటిలో ప్రతిభ ఉండొచ్చు.

ఈ రాష్ట్రాలు మినహా : ఈ మేరకు విద్యార్థి వ్యక్తిత్వాన్ని, పురోగతిని, సృజనాత్మకతను ఒక్కమాటలో చెప్పాలంటే సమగ్ర చరిత్రను చెప్పేలా ఈ కార్డును రూపొందించనున్నారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాలు తప్ప మిగతా రాష్ట్రాలన్నీ ఈ విద్యా సంవత్సరం (2025-26) నుంచే ఈ విధానాన్ని పాఠశాలల్లో అమలు చేస్తామని కేంద్రానికి తెలిపాయి.

తల్లిదండ్రుల అభిప్రాయాలు : విద్యార్థుల కుటుంబ వివరాలు, ఆధార్ సంఖ్య, మొబైల్ నంబరు, వివిధ పరీక్షల్లో (ఫార్మేటివ్ అసెస్‌మెంట్, సమ్మేటివ్ అసెస్‌మెంట్) మార్కులు ఇప్పటి వరకు ఉన్నాయి. కొత్తగా గత విద్యాసంవత్సరం ఫలితాలు ఎలా ఉన్నాయో కూడా ఈ కార్డులో పొందుపరుస్తారు. అలాగే విద్యార్థి గురించి ఉపాధ్యాయుల అభిప్రాయాలు ఉంటాయి. విద్యార్థికి పాఠశాల నుంచి ఎలాంటి సహకారం అవసరం, తదితర అంశాలపై తల్లిదండ్రుల అభిప్రాయాన్ని తీసుకుంటారు. పిల్లలు ఎలాంటి పురోగతి సాధిస్తున్నారో కూడా అభిప్రాయాన్ని పొందుపరుస్తారు.

తోటి విద్యార్థుల అభిప్రాయాలు : విద్యార్థుల గురించి వారి అభిప్రాయాలతోపాటు తోటి విద్యార్థుల అభిప్రాయాలనూ తీసుకుంటారు. ఇంట్లో చదువుకునేందుకు ఉన్న విద్యా వనరులైన పుస్తకాలు, దినపత్రిక, మొబైల్, ఇంటర్నెట్ వంటివి అందుబాటులో ఉన్నాయో లేదో పొందుపరుస్తారు. విద్యార్థుల స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలను కూడా తెలుసుకుని రాస్తారు. చదువుతోపాటు విషయాన్ని అర్థం చేసుకునే సామర్థ్యం, సృజనాత్మకత, సమస్యను పరిష్కరించే నేర్పు వంటి వాటిని ఉపాధ్యాయులు పరిశీలిస్తారు. ఆయా వివరాలను పత్రంలో పొందుపరుస్తారు.

ఆన్‌లైన్‌లోనూ అందుబాటులో : ఈ కార్డులను ఆన్‌లైన్‌లోనూ భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ అధికారులకు సూచించారు. ప్రత్యేక యాప్ తయారీపైనా దృష్టి సారించారు. ఇటీవలే కార్డు నమూనా రూపకల్పనపై ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు, ఎంఈవోలు, ఇతర అధికారులతో కార్యశాల నిర్వహించారు. మరో వారంలో ప్రభుత్వానికి అందజేస్తామని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. ఆమోదం అనంతరం సమగ్ర శిక్షా అధికారులు కార్డులను ముద్రించి పాఠశాలలకు సరఫరా చేస్తారు.

## నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి నష్టం జరగవద్దు

**జైపూర్:** నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి నష్టం జరగొద్దని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జైపూర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జనాభా నియంత్రణను అద్భుతంగా పాటించిన దక్షిణాదికి నష్టం జరగకూడద న్నారు. " బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విమర్శలు వస్తున్నాయి. రాజకీయలబ్ధి కోసం విద్వేషాలు సృష్టించడం చాలా సులభం. ప్రజలు రోడ్ల మీద ధర్నాలు చేయనంత మాత్రాన అంతా బాగుందని అనుకోవద్దు. ప్రజలు రాజకీయ పార్టీలు, వ్యవస్థ మీద చాలా అసంతృప్తిగా ఉన్నారు" అని చెప్పారు. హిందీ భాష గురించి మాట్లాడుతూ.. భాష అనేది మాట్లాడానికే కాదని, సంస్కృతికి ఒక గుర్తింపు లాంటిదన్నారు. భారత్‌లో 22 అధికార భాషలు, 300 అనాధికార భాషలు ఉన్నాయని చెప్పారు. తాము ఎవరిపైనా తెలుగు భాషను రుద్దనప్పుడు.. వాళ్లు (కేంద్రం) ఎందుకు హిందీని ఇతరులపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ప్రశ్నించారు.

భారతదేశానికి జాతీయ భాష అవసరం లేదని, హిందీని తమపై రుద్దకూడదని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారిన హిందీ భాషా అంశంపై ఆయన మాట్లాడారు. జైపూర్‌లో జరిగిన టాక్ జర్నలిజం 2025లో భాగంగా జరిగిన చర్చలో భాష విషయంలో గట్టి వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో కేటీఆర్, విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థి జాతీయ భాష గురించి అడగగా... హిందీ జాతీయ భాష కాదని, భారతదేశంలో అనేక అధికారిక భాషలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు. "ఏ భాష అయినా భావవ్యక్తీకరణకు ఓ సాధనం మాత్రమే. అది ఒక సాంస్కృతిక చిహ్నం. భారత్ లో 20 అధికారిక భాషలు, 300 అనధికార భాషలు ఉన్నాయి. హిందీ మాట్లాడేవారు ఎక్కువ ఉన్నారని హిందీ భాషను మా మీద రుద్దుతామంటే కుదరదు. తెలుగు భాషను జాతీయ భాషగా చేయాలని ప్రతిపాదిస్తే మిగతా ప్రాంతాల వారు ఒప్పుకుంటారా? 70-80 ఏళ్ళు దేశం బాగుంటే, మళ్లీ జాతీయ భాష ఎందుకు?" అని ప్రశ్నించారు. హిందీ భాషకు బడ్జెట్‌లో రూ. 50 కోట్లు కేటాయించి, తెలుగు, బెంగాలీ భాషలకు ఎందుకు నిధులు ఇవ్వలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల ప్రజలపై తెలుగును రుద్దనప్పుడు హిందీని తమపై ఎందుకు రుద్దుతున్నారని ఆయన నిలదీశారు. దేశంలో అత్యధికంగా మాట్లాడే భాష హిందీ అయినప్పటికీ, హిందీ నేర్చుకోవాలా వద్దా అనేది ప్రజలకే వదిలేయాలని, దానిని వారిపై బలవంతంగా రుద్దకూడదని ఆయన అన్నారు.

సోమవారం 21 జూలై 2025

http://www.agnidharanews.com
అగ్నిధార
నిజాల నిప్పు కణిక


# సంపాదకీయం

## ఈ అరకొర నివేదిక దేనికి?!

ఒక పెను విషాదంపై జరిగే దర్యాప్తు ఎంతో బాధ్యతాయుతంగా వుండాలి. ఆ ఉదంతంలో అసలు జరిగిందేమిటో చెప్పే ప్రయత్నం చేసినప్పుడు అస్పష్టతకు తావీయకూడదు. ప్రాథమిక దర్యాప్తుకైనా, పూర్తిస్థాయి దర్యాప్తుకైనా ఇదే వర్తిస్తుంది. కానీ గత నెల 12న గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం విషయమై శుక్రవారం అర్ధరాత్రి వెలువరించిన ప్రాథమిక దర్యాప్తు ఆ నియమాలను ఉల్లంఘించింది. బాధిత కుటుంబాల్లో అయోమయాన్ని మరింత పెంచింది. ఆ ప్రమాదం వైమానిక ప్రమాదాల చరిత్రలో పెద్దది. ఆ విషాద ఘటన సమ యంలో విమానంలో 242 మంది ప్రయాణికులుండగా, ఒకరు క్షేమంగా బయటపడ్డారు. భవంతిపై కూలినందువల్ల అక్కడున్న 19 మంది ప్రాణాలు కోల్పోయారు. విమానంలో ఇంధనాన్ని నియంత్రించే స్విచ్‌లు రెండూ ఆపివేసి వుండటం వల్లనే ప్రమాదం జరిగివుండొచ్చని దర్యాప్తు చేస్తున్న విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ఏఏఐబీ) ప్రాథమిక నివేదిక భావించింది. ఇది కేవలం ప్రాథమిక నివేదికే గనుక వెంటనే నిర్ణయానికి రావటం తగదని కేంద్ర వైమానిక మంత్రిత్వ శాఖ అంటున్నది. మంచిదే. అటువంటప్పుడు ఏఏఐబీ నివేదిక స్విచ్‌ల విషయంలో మరింత సమాచారం అందాకే వాటిని ప్రస్తావించి వుండాల్సింది. పైలెట్ల సంఘం కూడా నివేదికను తప్పుబడు తోంది. పైలెట్ల తప్పిదమే కారణమని అర్థం వచ్చేలా నివేదిక వుండటం సరికాదని విమర్శిస్తున్నారు. దర్యాప్తులో తమ ప్రతినిధికి ఇప్పటికైనా చోటీయాలని వారు అంటున్నారు. ఈ అయోమయం ఇప్పటికే పుట్టెడు దుఃఖంలో వున్న బాధిత కుటుంబాలను మరింత నొప్పించదా? అంతర్జాతీయ వైమానిక నిబంధనల ప్రకారం ప్రమాదం జరిగిన ఏడాదిలోగా తుది నివేదిక రావాలి. ఈలోగా విడుదల చేసే ప్రాథమిక నివేదిక పైలెట్లను తప్పుబట్టే విధంగా వుండటం, ఆ తర్వాత దాన్ని ప్రామాణికంగా తీసుకోవాల్సిన అవసరం లేదనటం న్యాయమేనా? ఘటనా స్థలంలో దొరికిన స్విచ్‌లున్న పరికరంలో అవి రెండూ 'ఆన్' చేసివున్నాయి. కానీ కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో ఒక పైలెట్ మరొకరితో 'ఇంధనం ఎందుకు నిలిపివేశావ్' అని అడగటం, అందుకు రెండో పైలెట్ 'నేనలా చేయలేదే...' అంటూ జవాబివ్వటం వినబడటాన్నిబట్టి స్విచ్‌లు ఆపివేసి వున్నట్టు దర్యాప్తు బృందం నిర్ధారణకొచ్చింది. కానీ రెండో పైలెట్ ఆ వెంటనే వాటిని సరిచేసి వుండొచ్చని, అందుకే అవి సక్రమంగా వున్న స్థితిలో లభించాయని నివేదిక అంటున్నది. ఈ సంభాషణల్లో అడిగిన వారెవరో, జవాబిచ్చిన వారెవరో దర్యాప్తు చేసినవారు గుర్తించారా? గుర్తించి వుంటే ఆ సంగతి వెల్లడించటానికి వారికున్న అభ్యంతరమేమిటి? ఒకవేళ అలాంటి అభ్యంతరం వున్నప్పుడు అసలు ఆ సంభాషణను బయటపెట్టడం దేనికి? విమానంలోని యాంత్రిక వ్యవస్థలు సంక్లిష్టమైనవి. విమాన గమనంలో మనుషుల జోక్యం దాదాపు అవసరం లేని 'ఫ్లై బై వైర్' వ్యవస్థ అందుబాటులోకొచ్చి దశాబ్దాలవుతోంది. ముఖ్యంగా విమానం టేకాఫ్ సమయంలోనూ, దిగే సమయంలోనూ ఆ వ్యవస్థ పూర్తిగా తనకు తానే అన్నిటినీ సరిచేసుకుంటుంది. పైకెగిరినప్పుడూ, కిందకు దిగినప్పుడూ అవసరమైన ఇంధనం సరఫరా అయ్యేలా చూసుకుంటుంది. ఇవి విఫలమైన పక్షంలో పైలెట్ అవసరమైన మార్పులు చేసుకోవ డానికే స్విచ్‌లుంటాయి. రెండు స్విచ్‌లకూ రెండువైపులా రింగ్‌లుంటాయి. వాటికి ప్రత్యేక లాకింగ్ వ్యవస్థ వుంటుంది. మనిషి ప్రత్యేకించి వాటిని స్విచాన్ చేయటానికైనా, స్విచాఫ్ చేయటానికైనా ముందు ఆ లాకింగ్‌ను తెరవక తప్పదు. రెండు స్విచ్‌లూ ఆగిపోవటానికి మధ్య సెకను వ్యవధి వుందని తేల్చారు. పైగా పైకెగురుతున్న సమయంలో ఎక్కువ ఇంధనం సరఫరా కావాల్సి వుండగా దాన్ని కావాలని ఏ పైలెట్ కూడా స్విచాఫ్ చేయడు. దానిపై దర్యాప్తు బృందం ఏ నిర్ధారణకూ రాలేదు. పైలెట్లుగా వ్యవహరించినవారి చరిత్ర చూసినా ఉద్దేశపూర్వకంగా ఆపివుంటారని ఊహించటం అసాధ్యం. ప్రధాన పైలెట్ సుమీత్ సభర్వాల్‌కు బోయింగ్ 787ను 8,600 గంటలు నడిపిన సర్వీస్ (మొత్తంగా 15,638 గంటల సర్వీస్) వుండగా, కో పైలెట్ క్లైవ్ కుందేర్‌కు బోయింగ్‌పై 1,100 గంటల అనుభవం, మొత్తంగా 3,403 గంటల అనుభవం వుంది. ఇద్దరూ ఈ విమానం నడపటానికి ముందు తగినంత విశ్రాంతి తీసుకున్నవారే. ప్రధాన పైలెట్ పర్యవేక్షణలో కో పైలెట్ ఇష్టానుసారం చేయటం సాధ్యపడదు. ఒకవేళ ఆ ప్రయత్నం జరిగివుంటే వాగ్వాదం చోటుచేసు కునేది. అది రికార్డయ్యేది. పూర్తి స్థాయి పారదర్శకతకు దర్యాప్తు సంస్థ ఎందుకు వెనకాడుతోంది? ఇద్దరి మధ్య జరిగిన సంభాషణను కేవలం ఒక ప్రశ్న, జవాబు స్థాయికి కుదించటంలోని మర్మమేమిటి? అటు తర్వాత లేదా అంతకుముందు వారేం మాట్లాడుకున్నారు? ఇది చెప్పకపోతే పైలెట్లలో ఒకరు ఆత్మాహుతికి పాల్పడ్డారా అనే సంశయం బయల్దేరుతుంది. ఎయిర్‌లైన్స్ రేటింగ్స్ వెబ్‌సైట్ ప్రధాన సంపాదకుడు జెఫ్రీ థామస్ అడుగుతున్నది ఇదే. దర్యాప్తు ఫలితాల గురించి అంతర్జాతీయంగా అనేకులు ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే ఈ రకం విమానాలను బ్రిటిష్ ఎయిర్‌వేస్ సంస్థ, వర్జిన్ అట్లాంటిక్ సంస్థ ప్రధానంగా వినియోగిస్తున్నాయి. ప్రాథమిక నివేదిక విడుదల చేయటం స్వాగతించదగిందే. కానీ ఇప్పటికే వున్న సంశయాలను మరింత పెంచేలా, అస్పష్టత అలుముకునేలా అది వుండటం సరికాదు. పైలెట్ల మధ్య జరిగిన సంభాషణ పూర్తి పాఠం విడుదల చేస్తే అటు పైలెట్‌ల సంఘం అభ్యంతరాలతోపాటు, ఇటు బాధిత కుటుంబాల సంశయాలు కూడా సమసిపోతాయి.

# సైన్య ఆధునీకరణలో కృష్ణారావుది చెరగని ముద్ర

జనరల్ కృష్ణారావు భారత ప్రసిద్ధ సైనిక అధికారులలో ఒకరు. ఆయన దూరదృష్టి గలవారు. 1971లో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో పాల్గొని అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. బంగ్లాదేశ్ విముక్తి సమయంలో ఆయన చేసిన సేవలు అసమానాలు. 1980 దశక ప్రారంభంలో భారత సైన్యాన్ని ఆధునీకరించడం ప్రారంభించారు. ఒక తరం సైనికులను ప్రేరేపించారు. జనరల్ కె.వి. కృష్ణారావుగా ఖ్యాతి నందిన కొటికల పూడి వెంకట కృష్ణారావు, జూలై 16 1923న విజయవాడలో కె.ఎస్. నారాయణ రావు, లక్ష్మీరావు దంపతులకు జన్మించారు. ఆయన ఆగష్టు 9, 1942 న ఇండియన్ ఆర్మీలో చేరారు. 1947 లో విభజన వరకు, యువ అధికారిగా ఉన్నపుడే రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నార్త్ వెస్ట్ ఫ్రాంటియర్, బెలూచిస్తాన్ లలో ఆయన పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌లలో విధులు నిర్వర్తించారు. భారత సైనిక దళాల మాజీ ఛీఫ్ ఆయ్యాక, జమ్మూ కాశ్మీర్, నాగాలాండ్, మణిపూర్, త్రిపుర రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసారు. ఆయన జమ్మూ కాశ్మీరు గవర్నరుగా మొదటిసారి 1989 జూలై 11 నుండి 1990 జనవరి 19, రెండవసారి 1993 మార్చి 13 నుండి 1998 మే 2 వరకు పనిచేసి చెరగని ముద్ర వేశారు. 1947 లో విభజన వరకు విస్తృతమైన పంజాబ్ అవాంతరాల సమయంలో, తూర్పు మరియు పశ్చిమ పంజాబ్ లలో పనిచేశారు. 1947 – 48లో జరిగిన భారత్–పాక్ యుద్ధంలో పాల్గొన్నారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపక శిక్షకులలో కృష్ణారావు ఒకరు. 1949 – 51 మధ్య ఆయన డిఫెన్స్ అకాడమీలో పని చేశారు. 1965 – 66లో లడఖ్‌లో ఒక దళానికి, 1969 – 70లో జమ్మూ ప్రాంతంలో ఇన్‌ఫాంట్రీ విభాగానికి కమాండర్‌గా వ్యవహరించారు. 1970 – 72 మధ్య నాగాలాండ్, మణిపూర్‌లలో తిరుగుబాట్ల అణచివేత దళాలకు నేతృత్వం వహించారు. 1971 యుద్ధంలో రావు అందించిన సహకారం, దేశం యొక్క ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండి పోతుంది. ఆ కాలంలో, ఆయన విభాగం 1971లో భారత – పాకిస్తాన్ యుద్ధంలో కూడా పాల్గొంది. సిల్హెట్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడంలో, ఈశాన్య బంగ్లాదేశ్ విముక్తికి కీలక పాత్ర పోషించారు. ఆ యుద్ధంలో కృష్ణారావు చూపిన ధైర్యం, సాహసోపేత



నిర్ణయాలు, నాయకత్వ ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం పరమ విశిష్ట సేవా పతకంతో సత్కరించింది. 1975 – 76 మధ్యకాలంలో, దేశ భవిష్యత్ రక్షణ కోసం పునర్వ్యవస్థీకరణ, ఆధునీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఛైర్మన్‌గా కూడా ఉన్నారు. ఆయన 1978–79 మధ్య ఆర్మీ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ గా పని చేశారు. తదనంతరం, పదోన్నతి పొందారు. 1979–81 మధ్య కాలంలో వెస్ట్రన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్– ఇన్ – చీఫ్ గా పని చేశారు. కృష్ణా రావు జూన్ 1, 1981 న ఆర్మీ స్టాఫ్ చీఫ్ గా నియమితులై, జూలై 1983 వరకు సమర్థ వంతంగా పని చేశారు. మార్చి 1982 నుండి జూలై 1983 వరకు సర్వీసులలో అత్యున్నత నియామకం అయిన చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ ఛైర్మన్ కూడా అయ్యారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బర్మా, బెలూచిస్తాన్ లలో పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌ల్లో విధులు నిర్వర్తించారు. ఆయన ఆర్మీ ఛీఫ్ గా 1983 లో పదవీ విరమణ చేసారు. కృష్ణారావు సేవలను గుర్తించిన కేంద్రం ఆర్మీ చీఫ్‌గా రిటైరైన అనంతరం ఆయనకు గవర్నర్‌గా అవకాశం కల్పించింది. 1984–89 మధ్య నాగాలాండ్, మణిపూర్, త్రిపుర గవర్నర్‌గా ఆయన పని చేశారు. మధ్యలో 1988లో కొంతకాలం పాటు మిజోరం గవర్నర్‌గా అదనపు బాధ్యతలను నిర్వర్తించారు. 1989 – 90 మధ్య, తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో ప్రాక్సీ యుద్ధం గరిష్ట స్థాయికి చేరుకున్నప్పుడు, 1993 – 1998 మధ్య జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా తిరిగి పని చేశారు. ఉగ్రవాదం, తిరుగు బాట్లతో అట్టుడికిన కశ్మీర్‌లో తిరిగి శాంతి నెలకొనేందుకు కృషి చేశారు. ఆయన జనవరి 30 2016 న న్యూఢిల్లీలో మరణించారు.

# అల్బనీస్‌పై ఆంక్షలు అహంకారపూరితం

పాలస్తీనా భూభాగాల్లో మానవ హక్కుల ఉల్లంఘనలను దర్యాప్తు చేయడానికి ఐక్యరాజ్యసమితి నియమించిన ప్రత్యేక రిపోర్టర్, స్వతంత్ర నిపుణురాలు ఫ్రాన్సెస్కా అల్బనీస్‌పై అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో ప్రెసిడెన్షియల్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం ఆంక్షలు విధించడం అప్రజాస్వామికం. యునైటెడ్ స్టేట్స్, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా రాజకీయ, ఆర్థిక యుద్ధప్రచారం నిర్వహిస్తున్నారన్న నెపంతో ఆమెపై ఆంక్షలు విధించడం ఏ రకంగానూ సమంజసం కాదు. ప్రజాస్వామ్యం గురించి అనునిత్యం నీతులు వల్లించే అమెరికా సాక్ష్యాత్తు ఐక్యరాజ్యసమితి స్వతంత్ర నిపుణురాలిపై ఈ రకంగా ఆంక్షలు విధించి విషమ పరిస్థితులకు గురిచేయడం కడు గర్హనీయం. ఒక రకంగా అంతర్జాతీయ సంస్థల ఉద్దేశాలను, లక్ష్యాలను అమెరికా ధ్వంసంచేస్తూ అప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తూనే ఉంది అని చెప్పవచ్చు. ఐక్యరాజ్యసమితి కౌన్సిల్‌లోని దేశాలు ఆయుధ నిషేధం విధించాలని, ఇజ్రాయెల్‌తో వాణిజ్య, ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలని ఫ్రాన్సెస్కా అల్బనీస్ పిలుపునిచ్చారు. గాజా లో ఇజ్రాయెల్ ప్రవర్తనను జాతి నిర్మూలన చర్యలు, అంతర్జాతీయ చట్ట ఉల్లంఘనలుగా ఆమె అభివర్ణించారు. వృత్తి ఆర్థిక వ్యవస్థ నుండి జాతి విధ్వంసం వరకు అంటూ ఫ్రాన్సెస్కా అల్బనీస్ నివేదికను ప్రచురించారు. 'ఆయుధ తయారీదారుల నుండి ఆర్థిక సంస్థల వరకు 48 మంది కార్పొరేట్ వ్యక్తులను ఇజ్రాయెల్ ప్రభుత్వంతో వారి సహకారం ఆధారంగా లాభాన్ని ఆర్జించారు' అని ఆమె నివేదికలో ఆరోపించారు. దీనిని సహించని అమెరికా అన్యాయంగా ఆమెపై ఆంక్షలు విధించి తన దమననీతిని బట్టబయలు చేసుకోవడం విడ్డూరంగా ఉంది. ఐక్యరాజ్యసమితి వ్యవస్థలో ఫ్రాన్సెస్కా అల్బనీస్‌ని పదవినుండి తొలగించాలని లక్ష్యంగా పెట్టుకున్న అమెరికా ఒత్తిడి ప్రచారం చిట్టచివరికి విఫలమైన తర్వాత ఈ రకమైన ఆంక్షలు ముందుకువచ్చాయని స్పష్టంగా అర్థమవుతుంది. ఆమెపై ఇలా అన్యాయంగా ఆంక్షలు విధించడం అంతర్జాతీయ మానవ హక్కుల వ్యవస్థను మరింతగా బలహీనపరుస్తుంది. స్పెషల్ రిపోర్టర్లపై ఈ



రకమైన ఏకపక్ష ఆంక్షలను అమెరికా విధించడం ఏమాత్రం సమంజసం కాదు. ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఇప్పుడు ఆస్తుల ఫ్రీజింగ్, ప్రయాణ ఆంక్షలను ఎదుర్కొనడం బాధాకరం. 'ఈ ఆంక్షలు నన్ను తిరగకుండా నిరోధించవచ్చు. సాధారణంగా నాతో నిమగ్నమయ్యే వ్యక్తులపై ఈ ఆంక్షలు ప్రభావాన్ని చూపిస్తాయి. అమెరికా నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న మానవ హక్కుల పరిరక్షకులకు ప్రమాదకరమైన సంకేతంగా నిలిచింది' అని ఫ్రాన్సెస్కా అల్బనీస్ పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. అమెరికా తనపై ఆంక్షలు విధించడాన్ని ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఖండించి ఈ ఆంక్షల చర్యను 'అపరాధ భావన'గా అభివర్ణించారు. 'శక్తివంతులు శక్తి లేని వారి కోసం మాట్లాడే వారిని శిక్షించడం బలానికి సంకేతం కాదు. అది అపరాధానికి సంకేతం. తనపై అమెరికా విధించిన ఆంక్షలను మాఫియా తరహా బెదిరింపులను తలపిస్తున్నాయి. విమర్శకులను శిక్షించే ప్రయత్నంలో భాగంగానే అమెరికా ఈ తరహా ఆంక్షలు విధిస్తూనే ఉంది అని అవగతం అవుతుంది. ప్రపంచ సమస్యలపై నివేదించడానికి ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి నియమించిన నిపుణులలో ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఒకరుగా ఉన్నారు. మానవ హక్కుల మండలి ప్రత్యేక విధానాలు అని పిలువబడే దాని కింద ప్రత్యేక రిపోర్టర్లను నియమిస్తారు. కౌన్సిల్ ఆదేశాన్ని నెరవేర్చడంలో స్పెషల్ రిపోర్టర్లు ఒక ముఖ్యమైన పాత్రని పోషిస్తున్నారు. వారు ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల సమస్యలను పర్యవేక్షించడానికి, నివేదించడానికి నియమించబడిన స్వతంత్ర నిపుణులుగా కొనసాగుతారు. వారు జెనీవాలోని కౌన్సిల్‌కు, అలాగే న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి క్రమం తప్పకుండా నివేదిస్తారు. ఈ నిపుణులు వారి వ్యక్తిగత హోదాలో పనిచేస్తారు. ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఒక అంతర్జాతీయ మానవ హక్కుల న్యాయవాది. ఆమె జార్జ్‌టౌన్ విశ్వవిద్యాలయంలోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది స్టడీ ఆఫ్ ఇంటర్నేషనల్ మైగ్రేషన్‌లో అనుబంధ స్కాలర్, మధ్యప్రాచ్యంలో నిపుణురాలు. ఆమె ఆక్రమిత పాలస్తీనా భూభాగాల్లో మానవ హక్కులపై ఐక్యరాజ్యసమితి ప్రత్యేక నిపుణురాలుగా కొనసాగుతున్నారు. 2023 అక్టోబర్‌లో గాజాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఆమె ఇజ్రాయెల్ యుద్ధ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ శాంతికోసం కృషి చేస్తూనే ఉన్నారు. గాజా ప్రాంతంలో పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ నిరాటకంగా కొనసాగిస్తున్న యుద్ధాన్ని 'జాతిహత్య'గా ఫ్రాన్సెస్కా అల్బనీస్ అభివర్ణించారు. ఇజ్రాయెల్ నిరాటకంగా కొనసాగిస్తున్న యుద్ధోన్మాదాన్ని 'ఆధునిక చరిత్రలో అత్యంత క్రూరమైన మారణహోమాలలో ఒకటి' అని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిని ఉద్దేశించి ఆమె పేర్కొనడం గమనార్హం. అంతర్జాతీయ సంస్థలు నియమించిన వ్యక్తులపై దాడులు, ఆంక్షలు, బెదిరింపులను నియంత్రించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. శాంతి కోసం కృషి చేస్తున్న ఫ్రాన్సెస్కా అల్బనీస్‌పై ఆంక్షలు విధించడం పట్ల ప్రపంచవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం అవుతూనే ఉంది. ఆంక్షలు ప్రమాదకరమైన ప్రమాణాలను నెలకొల్పుతాయని ఐక్యరాజ్య సమితి నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రత్యేక రిపోర్టర్, స్వతంత్ర నిపుణురాలు ఫ్రాన్సిస్కా అల్బనీస్‌పై అమెరికా ఆంక్షలను వెనక్కి తీసుకోవాలని ఐక్యరాజ్యసమితిసహా అనేక సంస్థలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. అంతిమంగా ఫ్రాన్సిస్కా అల్బనీస్‌పై తక్షణమే ఆంక్షలను ఎత్తివేయాల్సిన అవసరం తప్పకుండా ఉంది. ఈ దిశగా ప్రగతిశీల ప్రజాస్వామ్యశక్తులు ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది.

# టీ బీజేపీలో కుదుపు

కేంద్రంలో పాలనతోపాటు పార్టీని వదలని నేతలు, కార్యకర్తలు ఉన్న పార్టీగా పేరున్న బీజేపీలో పెద్దగా రాజకీయ సంక్షోభాలు కనబడవు. ఢిల్లీ గద్దెనే కాకుండా ఉత్తరభారతంలో అత్యధిక రాష్ట్రాల్లో తమ పాలనను నిలుపుకొంటున్న బీజేపీ.. దక్షిణాదిలో పాగా వేయాలని సుదీర్ఘ కాలంగా కలలు కంటున్నది. గతేడాది ఆంధ్రప్రదేశ్ పాలక కూటమిలో భాగమైనందుకు తెలుగు రాష్ట్రాల బీజేపీ అనుయాయులు మురిసిపోతున్నారు. అదే ఊపులో తెలంగాణలో కూడా డబుల్ ఇంజిన్ సర్కార్‌ను ఏర్పాటు చేయాలని వారు ఉబలాటపడుతున్నారు. నిజానికి రాజకీయ సమీకరణాలు కుదరక, కాంగ్రెస్ తప్పిదాల వల్ల తెలంగాణలో బీజేపీ అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో చెప్పుకోదగ్గ స్థానాలు సాధించగలిగింది తప్ప, ఇప్పటికీ ఈ నేలకు చెందిన ఓటర్ల మనస్సుల్లో 'ఇది మా పార్టీ' అన్న ముద్రను వేయలేకపోయింది. పార్టీలో ఉన్న నేతలతో పాటు తమ రాజకీయ అవసరాల కోసం చేరిన కొందరు రాజకీయ జీవులు తప్ప కొత్తగా ఆ పార్టీకి బలం చేకూరేలా జరిగిన పరిణామాలేవీ లేవు. ఎన్నికల సమయంలో గాలివాటం లాభం తప్ప జనం ఆ పార్టీ వెంట ఉన్నారని చెప్పడానికి రుజువులేమీ కానరావు. ఆ పార్టీ నాయకుల వెంబడి ఎప్పుడూ ఉండే కాషాయ తలపాగాల పాత ముఖాలే తప్ప కొత్తవేవి కానరావు.

అయితే కేంద్రంలో ఉన్నది బీజేపీ ప్రభుత్వం. కాబట్టి, తెలంగాణను కూడా బుట్టలో వేసుకొనే విద్య ఏదో వారి దగ్గర ఉంటుందనే ఆశ ఆ పార్టీ నాయకుల్లో ఉంది. తెలంగాణలో ఎటూగాని నేతలకు ఆశ్రయంగా పనికి రావడంతో ఆ పార్టీ నాయకుల సంఖ్య కూడా పెరిగింది. అయితే, ఈ మధ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక సమయంలో ఆ పార్టీ కొంత కుదుపులు ఎదుర్కోవలసి వచ్చింది. ఎన్నడూ లేని విధంగా కొందరు నేతలు తమ అసంతృప్తిని బహిరంగ చర్చకు తెచ్చారు. ఆ పదవిని ఆశించినవారిలో ఈటెల పేరు కూడా వినవచ్చింది. తనకు పదవిని కట్టబెట్టనందుకు ఆయన అలకబూనినట్టుగా వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే నిస్పృహలో జారుకున్నట్టుగా తెలుస్తున్నది. పార్టీ లైన్‌ను దాటి బహిరంగంగా ఎవరూ నోరు జారవద్దన్న అధిష్ఠానం ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఓ సీనియర్ నేతపై పరోక్షంగా మాటల దాడికి దిగడం చర్చనీయాంశంగా మారింది. ఇది ఆ పార్టీలో నేతల మధ్య సఖ్యత కొరవడిందని చెప్పేందుకు నిదర్శనం. నిజానికి ఈటెలను బీజేపీ రాజకీయంగా ఎంతగానో కాపాడింది. ఎమ్మెల్యేగా ఓడిపోయినా మేడ్చల్ పార్లమెంట్ సీటిచ్చి గెలిపించుకుంది. బీఆర్ఎస్‌ను వదిలిపెట్టిన తర్వాత ఆయన ఓ రాజకీయ శూన్యంలోకి కూరుకుపోయారు. తన చుట్టూ భూకబ్జాల కేసులు చుట్టుముట్టాయి.

# తండాలలో త్రాగునీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు

**ఐక్యత ఫౌండేషన్ సహకారంతో**

**3,00,000 మూడు లక్షలతో వాటర్ ప్లాంట్ నిర్మాణం.**

**టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.**





**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం గానుగట్టు తండాలో టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ.3,00,000 మూడు లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ వెనకబడిన గిరిజన తండాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, చాలా ప్రాంతాలలో సరైన నీటిశుద్ధి వనరులు లేక కొన్ని చోట్ల ఫ్లోరైడ్ నీరు కావొచ్చు మరికొన్ని చోట్ల ఇతర కలుషితాల నీరు కావొచ్చు ఆరోగ్యవంతమైన నీటిపై అవగాహన రాహిత్యంతో కూడా ప్రజలు వాటిని త్రాగడం వలన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని నియోజకవర్గంలో చాలా తండాల్లో ఈ సమస్య నా దృష్టికి రావడం జరిగిందని నా వంతు ప్రయత్నంగా ప్రతి తండాకు శుద్ధమైన త్రాగునీటిని అందించి ఆరోగ్యవంతమైన గిరిజన తండాలే లక్ష్యంగా మా ఐక్యత ఫౌండేషన్ సేవలు ముందుకు సాగుతున్నాయని అందులో భాగంగానే ఈరోజు గానుగట్టు తండాలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. నీటిశుద్ధి కేంద్రం ఏర్పాటు సందర్భంగా తాండ వాసులు మాట్లాడుతూ మా గిరిజన తండా అభివృద్ధికి అడిగిన వెంటనే తమ సమస్యలు తీరుస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఎల్లపుడు రుణపడి ఉంటామని మా గానుగట్టు తండాలో వెంకటేశ్వరస్వామి దేవాలయానికి గత పర్యటనలో రూ.ఐదు లక్షల విరాళం అందించి దేవాలయ అభివృద్ధికి సహకారం అందించారని ఆరోజు మేము మా త్రాగునీటి సమస్య గురించి చెప్పగా వెంటనే స్పందించి మాకు మూడు లక్షల రూపాయలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మా దాహార్తి తీసుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నిండు నూరేళ్లువారు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి శాంతి గోపాల్ నాయక్,మాజీ సర్పంచ్ పత్యనాయక్ మాజీ ఉప సర్పంచ్ రమేష్,స్థానిక నాయకులు లోక్య, భక్య,రాజు బీక్య పరమేష్, తరుణ్స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లోనే మహిళలకు పెద్దపీట

**57 మహిళా సంఘాలకు 5.47 కోట్ల**

**బ్యాంకు నిధులు మంజూరు**

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేరుస్తుందని, మహిళా సంఘాల ఆర్థికా భివృద్ధికి ప్రభుత్వం బాటలు వేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని సికేఆర్ ఫంక్షన్ హాల్ లో కల్వకుర్తి వెల్దండ చారగొండ మండలాల మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీకార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలాల పరిధిలోని 57 స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకు ద్వారా రూ.5.47 కోట్లు మంజూరైన చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్ నాయక్, అనంతరం వివిధ ప్రమాదాలలో మరణించిన 14 మంది కుటుంబ సభ్యులకు 6.88 లక్షల బీమా చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు అనుగుణంగా మహిళల సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిచ్చి, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తుందని తెలిపారు. అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా రాణించాలని కోరారు ప్రజల ఆకాంక్షల కనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీకాంత్ రెడ్డి, వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, ఎమ్మార్వో ఇబ్రహీం మోతిలాల్ నాయక్ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, సురేందర్ రెడ్డి,పర్వత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మరియు యువజన కాంగ్రెస్ వివిధ మండలాల మహిళా సంఘం సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఇంటెక్ వెల్ దగ్గర ఇద్దరు పంపు ఆపరేటర్లను కేటాయించాలి

**ఏఐటియుసి ఆర్జీ వన్ సహాయ కార్యదర్శి రంగు**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సింగరేణి ఆర్జీవన్ ఏరియా గోదావరిఖని గోదావరి నది సింగరేణి ఇంటెక్ వెల్ వద్ద షిఫ్ట్ కు ఇద్దరు పంపు ఆపరేటర్ల ను కేటాయించాలని సింగరేణి గుర్తింపు కార్మిక సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆర్జీవన్ సహాయ కార్యదర్శి రంగు శ్రీను డిమాండ్ చేశారు.ఆదివారం గోదావరినది వద్ద ఉన్న సింగరేణి ఇంటెక్ వెల్ ను ఆయన సివిల్ డిపార్ట్మెంట్ ఏఐటియుసి కార్యదర్శి దాసరి శ్రీనివాస్,ఇతర నాయకుల తో కలిసి పరిశీలించారు.అనంతరం శ్రీను మాట్లాడుతూ ఆదివారం ప్లే డె సందర్భంగా మొదటి షిఫ్ట్ లో ఇద్దరు పంపు ఆపరేటర్లను కేటాయించాల్సి ఉండగా ఒక్కసూపర్ వైజర్ కేటాయించడం సరైంది కాదన్నారు.గత వారం డ్యూటీలు నిర్వహిస్తున్న పంప్ ఆపరేటర్ కి గుండె నొప్పి రావడం తో ఇంకొక పంప్ ఆపరేటర్ సహాయంతో హాస్పిటల్ కి తీసుకెళ్లామని గుర్తు చేశారు.సంబంధిత హాస్పిటల్ డాక్టర్లు ఆ పంప్ ఆపరేటర్ ని పై స్థాయి హాస్పిటల్ కి రెఫర్ చేశారని,ప్రతి రోజు షిఫ్ట్ కి ఇద్దరు పంప్ ఆపరేటర్ లను కేటాయించాలని,ఇక్కడ ఉన్న స్మశాన వాటికలో నిత్యం మరణించిన వారి అంత్యక్రియలు జరుగుతాయని,ఇంటెక్ వెల్ వద్ద విపరీతంగా శబ్దం వస్తుందని,దీని వల్ల పని చేస్తున్న కార్మికులు అనారోగ్యాలకు గురి అవుతున్నారన్నారు.యాజమాన్యం స్పందించి ఇంటెక్ వెల్ వద్ద షిఫ్ట్ కు ఇద్దరు పంపు ఆపరేటర్లు విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని శ్రీను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు తాని రాజబాబు,రంజిత్ పాల్గొన్నారు.

# చర్చి అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తా

**45 వేల రూపాయలతో 100 కుర్చీలు అందజేత**

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగల్**

**విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని సిబిఎం కళాశాలలో చర్చికి 45 వేల రూపాయలతో 100 కుర్చీలను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగల్ విండో చైర్మన్ జూపల్లి కృష్ణారావు సహకారంతో సమకూర్చిన కుర్చీలను ఆదివారం చర్చి నిర్వాహకులకు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ సాయికుమార్ అందించారు. చర్చి అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని జూపల్లి భాస్కరరావు పేర్కొన్నాడు.ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు మాట్లాడుతూ అడిగిన వెంటనే కుర్చీలను అందజేసిన సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు కి ఏసు దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని, అదేవిధంగా ఆయనకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో, పాస్టర్ ఆనందు, సైదులు, బాలస్వామి, ప్రకాష్, సీతయ్య, ఏసేబు, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

## గంటపాటు...కుండపోత...మంథనిలో భారీ వర్షం



**అగ్నిధార న్యూస్ మంథని :** శనివారం సాయంత్రం 8 గంటలకు ప్రారంభమైన చిరుజల్లులు రాత్రి 9:00 కల్లా భారీ వర్షంగా మారి కుండపోతగా కురిసింది. దీంతో వర్షాభావంతో తల్లడిల్లిన రైతులు ఊపిరి పీల్చుకున్నారు.గంటసేపు ఏకధాటిగా కురిసిన వర్షానికి పట్టణంలోని రోడ్లన్నీ జలమయం అయ్యాయి. నాళాలు పొంగి పొర్లాయి. ఇన్నాళ్లు ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అయిన జనాలకు భారీ వర్షం కురియడంతో వాతావరణం చల్లబడి సేద తీరుతున్నారు. భారీ వర్షం కురిసిన చెరువులు కుంటల నిలువ నీటి సామర్థ్యానికి తగినంత నీరు రాలేదు. మరో రెండు మూడు భారీ వర్షాలు కురిస్తే కానీ చెరువులు, కుంటలు జలకళ సంతరించుకుంటాయని రైతులు అంటున్నారు. నాట్లు వేసుకునే రైతులకు శనివారం రాత్రి కురిసిన వర్షం ఊరటనిచ్చింది.

## ఏసిపిని పరామర్శించిన నాయకులు



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** ఆదివారం పెద్దపల్లి ఏసీపి గచ్చి కృష్ణ తండ్రి చనిపోగా తన స్వగ్రామం మంచిర్యాల జిల్లా రసూల్ పల్లె గ్రామంలో వారి నివాసనికి వెల్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్ లల్లూ నల్లెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాత కోట తండాలో 4 ఐమాస్ట్ లైట్లతో పాటు పాఠశాలలో బెంచీలు

**ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం లోని పాత కోట తండా గ్రామ పంచాయతీలో బోనాల పండుగ సందర్భంగ బోనాల పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పాల్గొనడం జరుగుతుందని అన్నారు అలాగే తండా లో 4 ఐమాక్స్ లైట్ లు మరియు ప్రైమరీ స్కూల్ లలో విద్యార్థులకు కూర్చోవడానికి 12 బెంచీలు ఇవ్వడం జరిగింది అన్నారు. అన్ని విధాలుగా సహకరించిన ఉప్పల వెంకటేష్ కి తండా పెద్దలు యువకులు ఉప్పల కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అలివేలు జీర్యా నాయక్ , యువ నాయకులు గోపిచంద్, శ్రీను,జగన్,రమేష్ శ్రీను గోపాల్,తౌర్య,వెంకటేష్, మల్లేష్,మోహన్, ధర్మ, లక్కిరాం, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం

**చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని తాళ్లగుట్ట తండా కి చెందిన రత్నావత్ వాల్య కంమ్లి దంపతులకు చెందిన రత్నావత్ వంశీ వయసు16 బ్రెయిన్ స్ట్రోక్ తో ఆకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి తన ట్రస్టు ద్వారా మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 6000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పాండు నాయక్,రతన్ నాయక్,పుల్య నాయక్,మాజీ వార్డు సభ్యులు రఘు నాయక్,చంద్య నాయక్, మెగ్య నాయక్,రాములు నాయక్, కిషన్,హరి,వాల్య,శ్రీను, వినోద్, భూత, కుమార్,పవన్, తదితరులు పాల్గొన్నారు

# సమాజంలో యువత స్వయం ఉపాధితో ఎదగడం అభి నందనీయం

**టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలే మల్లయ్య కుమారుడు నూతనంగా ఏర్పాటు చేసిన మిస్టర్ జగేరి టీ పాయింట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రస్తుత కాలంలో యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా,స్వయం ఉపాధి మార్గాన్ని ఎంచుకుని వ్యాపారాన్ని ప్రారంభించడం అభింద నీయమని,చిన్న స్థాయి వ్యాపారాలు కూడా ఆత్మవిశ్వాసంతో చేస్తే పెద్ద స్థాయిలో విజయాలకు నాంది అవుతాయని,యువత స్వయంగా ఉపాధి అవకాశాలు వెతుక్కుని ముందుకు సాగితేనే వారి భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని, ఉద్యోగ అన్వేషణతో పాటు స్వయం మార్గాలను కూడా యువత దృష్టిలో ఉంచుకొని వారి కెరీర్ని నిర్మించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా యజమాని కాలే మల్లయ్య కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలే మల్లయ్యతో పాటు మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు,సీనియర్ నాయకులు మల్లేష్ నాయక్,కొండల్ యాదవ్, గుండ్రాతి కుమార్ గౌడ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.




# అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలి

**ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ధమాస ప్రకారం టికెట్స్ కేటాయించాలి**

**పోలాల అమావాస్య, దీపావళి బతుకమ్మ పండుగలకు సెలవు దినాలు ప్రకటించాలి**

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబును కోరిన మార్షల్ దుర్గం నగేష్**





**అగ్నిధార న్యూస్ (హైదరాబాద్):** నేతకానిమహర్ కులస్తుల కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలని, నేతకానిలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా నిష్పత్తి ప్రకారం టిక్కెట్లు కేటాయించాలని, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కోరారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబును హైదరాబాదులో తన బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేతకానిమహర్ కులస్తులు 15 లక్షలకు పైగా ఉన్నారని, నూటికి ఎనభై శాతం ప్రజలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండడంవల్ల ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. అన్ని కులాలకు ప్రాతినిధ్యం ఇచ్చినట్లు నేతకానిమహర్ కులానికి కూడా ప్రాతినిధ్యం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేతకానిమహర్లను నామినేటెడ్ పదవుల్లో తీసుకోవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నేతకాని మహర్ కులస్తుల జనాభా నిష్పత్తి ప్రకారం సర్పంచ్ లు, ఎంపీటీసీ, జడ్పిటిసి టికెట్లు కేటాయించాలన్నారు. ప్రతి సంవత్సరం నేతకాని కులస్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే పోలాల అమావాస్య, సీతంపేట దీపావళి బతుకమ్మ పండుగలకు సెలవు దినాలు ప్రకటించి ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో నేతకానిమహర్ కులస్తులకు సముచిత స్థానం కల్పిస్తానని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి అన్నింటికి త్వరలోనే పరిష్కారం చూపుతామని తెలిపారన్నారు. ఆయన వెంట సమతా సైనిక దళ్ నాయకులు ముడిమడుగుల సురేష్, చందనగిరి శివప్రసాద్, తదితరులు ఉన్నారు.

# జిఓ 282 ను రద్దు చేయాలి

**ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూరేలా ఉన్న జీవో నంబర్ 282 ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ డిమాండ్ చేశారు.ఆదివారం గోదావరిఖని గాంధీ నగర్ లోని ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టీ యు) పెద్దపల్లి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను విడనాడాలని కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి,రెగ్యులరైజ్ చేయాలని,కే జీ బీ వీ లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి జీతాలు పెంచకుండా అధిక పని చేయిస్తూ శ్రమను దోపిడి చేస్తున్నారని ఆరోపించారు.తక్షణమే కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బందికి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి దారులకు,8గంటల నుండి పది గంటలు పెంచడం వల్ల కార్మికుల శ్రమ దోపిడీ గురవుతారన్నారు.పని గంటల పెంపు జీ ఓ రద్దు చేయాలని ఆటో కార్మికులకు 12 వేలు ఇస్తామన్న హామీని వెంటనే నెరవేర్చాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు సకాలంలో జీతాలు ఇవ్వాలని హాస్పిటల్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు పెండింగ్ బకాయిలను చెల్లించాలని హమాలీ మోటార్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికుల కు ప్రమాద భీమాను కల్పించాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల దృష్టి సారించాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్,ఉపాధ్యక్షులు చిలుక శంకర్,జిల్లా నాయకులు ఈదునూరీ రామకృష్ణ ఐ.రాజేశం ఎం.దుర్గయ్య జీ.మల్లేశం బి.బుచ్చయ్య పి.స్వామి కే.ఎల్లయ్య బి.కొమరయ్య,తోట్ల రాయమల్లు,చింతల శేఖర్,ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.



## చిరంజీవి ప్రణవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తల్ మండలంలోని మైసి గండి ఎస్ కె ప్యాలెస్ లో తెలంగాణ పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్ కుమారుడు చిరంజీవి ప్రణవ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుటాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా.ప్రణవ్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, విజయవంతంగా విదేశీ విద్య అభ్యసించి గొప్ప గమ్యాలను చేరుకోవాలని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, మల్లేష్ నాయక్, రఘు యూసుఫ్ బాబా,కొండల్ యాదవ్,రమేష్ నాయక్,అభినవ్ రెడ్డి,యాదయ్య,శేఖర్ రాఘవేందర్ శ్రీను నాగిళ్ల శివ,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చిరాజం ప్రధమ వర్ధంతికి హాజరైన సమతా సైనికులు

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** పెద్దపల్లి జిల్లా రామగుండం హౌసింగ్ బోర్డ్ కు చెందిన సమతా సైనిక దళ్ నాయకులు, జర్నలిస్టు గూడూరు లవన్ కుమార్ తండ్రి గూడూరి బుచ్చిరాజం ప్రధమ వర్ధంతికి ఆదివారం రోజున సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ తమ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు బుచ్చిరాజం చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. గూడూరి బుచ్చిరాజం పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మాట్లాడుతూ బుచ్చిరాజం విప్లవోద్యమంలో చాలాకాలం పనిచేసి బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా పోరాడారని తెలిపారు. వారి కుమారుడు గూడూరు లవన్ కుమార్ కూడా సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొంటున్నారని వారి కుటుంబానికి సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ చాలా ఎల్లప్పుడూ అండగా ఉంటామని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులు గుండెబోయిన సదన్ కుమార్, మహంకాళి సంపత్, సమత సైనిక్ దళ్ నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి శాంతి కుమార్, చందనగిరి శివ ప్రసాద్, మేరు కుల సంఘం భువనగిరి జిల్లా అధ్యక్షులు కీర్తి విజయకుమార్, గూడూరి లవన్ కుమార్ కుటుంబ సభ్యులు సోమ ముకేష్, రామగిరి రమేష్, రామగిరి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## మందకృష్ణ మాదిగను కలిసిన మహమ్మదాబాద్ మండలవాసులు



**అగ్నిదార న్యూస్ మహమ్మదాబాద్:** చేయూత పెన్షన్‌ను వికలాంగులకు ?6000, వృద్ధులకు ?4000 గా పెంచాలని డిమాండ్ చేస్తూ మహబూబ్‌నగర్ క్రౌన్ గార్డెన్‌లో జరిగిన సమావేశానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మందకృష్ణ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహమ్మదాబాద్ మండల వాసులు ఆయన్ని మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వీ.హెచ్.పి.హెచ్ రాష్ట్ర నాయకుడు దానకారి రవి, విశ్వహిందూ పరిషత్ మండలాధ్యక్షుడు వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## సింగితం లో ఘనంగా పోచమ్మ బోనాల మహోత్సవం



సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ సింగితం గ్రామంలో పోచమ్మకు ఆషాఢమాసం ను పురస్కరించుకుని ఆదివారం బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ,ముందుగా గ్రామం లో ఉన్న దుర్గమ్మ తల్లికి నిండు కలశాలతో అభిషేకం చేశారు తదనంతరం పోచమ్మ అమ్మవారికి అభిషేకం చేసి,ప్రత్యేక పూజాకార్యక్రమాలు గావించి,ఘటంను సమర్పించారు అనంతరం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పోచమ్మకు ఒడి బియ్యం పోసి నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు,తదనంతరం డోలు వాయిద్యాలు డప్పుచప్పుళ్ల నడుమ శివసత్తుల పునకలు,పిల్లలు,పెద్దలు,యువకుల నృత్యాల నడుమ పురవీధులగుండా ఊరేగింపుగా వచ్చి మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించారు ఈ సందర్భంగా ఆలయ సన్నిధిలో అన్నప్రసాదా వితరణ గావించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు

# ప్రజలందరి కీ బోనాల శుభాకాంక్షలు తెలిపిన పిఎస్‌సి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి :** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికి బోనాల పర్వదిన శుభాకాంక్షలు పిఎసి చైర్మన్ ఆరెక పూడిగాం ధీ.తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి డివి జన్ పరిధిలోని తార నగర్ లో గల తుల్జాభవాని అమ్మవారి దేవాలయంలో జరిగిన బోనాల ఉత్సవాలలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికి బోనాల పర్వదిన శు భాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటున్నాను అని,పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకో వలనే ఉద్దేశ్యం తో నియోజకవర్గం లోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని ,బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేల బోనాలు నిర్వహించుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాని,గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాల వారు అంగరంగా వైభవంగ పండుగల జరుపుకునేల కృషి చేస్తున్నారు అని పిఎసి చైర్మన్ గాంధీ తెలిపారు. తెలం గాణను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెలుతున్నారని పిఎస్ సి చైర్మన్ గాంధీ కొనియాడారు.బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేశామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్ని రకాల వసతులు కలిపిస్తూ ప్రశాంత వాతావరణం కలిపించామని, బోనాలు ఎంతో అం గరంగ వైభవంగా జరిగేల అన్ని ఏర్పాట్లను చేశామని, బోనాల పండుగ మంచి ప్రశాంత వాతావరణంలో జరిగేవిదంగా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని పి ఎస్ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మా దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

**నాగార్జునసాగర్ :** ఆషాఢ మాసం ఆదివారం కా వడంతో సాగర్ హిల్‌కాలనీ,పైలాన కాలనీల్లో బోనాల సందడి నెలకొం ది. భక్తులు అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయం వరకు బోనాలతో పాటు ఫలహార బండ్లు,తొట్టెల, అమ్మవారి శకటాలతో పాటు పోతురాజుల విన్యాసాలు,డప్పువాయిద్యాల మధ్య భారీ ఊరేగింపుతో వచ్చి దేవతలకు నైవేద్యం సమర్పించారు హిల్‌కాలనీ డౌన పార్కు ముత్యాలమ్మ ఆలయం,బుద్ధవనం భవానీ ఆలయం వద్ద,పైలాన కాలనీ పోచమ్మ ఆలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు.అమ్మ చల్లంగా దీవించు అంటూ..ఆదివారం నందికొండ మున్సిపాలిటీ 9వ మాజీ కౌన్సిలర్ రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని అమ్మవారికి బోనాలు సమర్పించారు ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి హాజరయ్యారు ప్రతి ఏటా ఆషాఢ మాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించే బోనాల పండుగ ఈ సంవత్సరం కూడా కన్నుల పండుగగా జరిగింది.పట్టణంలోని పలు కాలనీల వాసులు హాజరై బోనాలను ఊరేగింపుగా తీసి,అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.కోరిన కోరికలు తీర్చే పేరున్న ముత్యాలమ్మ కాళికమ్మ దేవాలయాల్లో భక్తులు దర్శనం చేసుకుని కానుకలు సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి హాజరై బోనమెత్తి అమ్మవారికి హారతి అందించారు. పాడిపంటలతో రైతులు,తాలూకా,పట్టణ ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండేలా అమ్మవారి అనుగ్రహం ఉండాలని కోరారు. బోనాల పండుగలో పట్టణ నాయకులు, ప్రజలు,సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**రాజేంద్రనగర్ :** అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆషాడ మాసం బోనాల ఉత్సవాలలో భాగంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ, పద్మశాలిపురం, టీఎన్జీవోస్ కాలనీ, ప్రేమావతిపేట్, నేతాజీ నగర్, బుద్వేల్, అప్కో కాలనీ, పలు కాలనీ లో జరిగిన బోనాల పండుగ ఉత్సవాలలో స్థానిక నాయకులతో కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి కలిసి ప్రత్యేక పూజలు చేశారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అమ్మవారి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారో గ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలియజేశారు. అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చి రెడ్డి, ఎల్వీ రెడ్డి, పాండు శ్రీకాంత్ రెడ్డి, అభి మల్లికార్జున్ శ్రీనాథ్ ఉత్తమ్ కిరణ్ సుమంత్ రాజవర్ధన్ రెడ్డి, పాండురంగారెడ్డి, సురేష్ ముదిరాజ్ చందు పవన్ వాసు రఘు ముదిరాజ్ సూర్యనారాయణ చింటూ నిఖిల్ చక్రధర్, లక్ష్మణ్, , సురేష్, రవి, సురేష్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి మత్తులో హత్యలు చేస్తున్నారు?

**సిద్ధిపేట :** సిద్ధిపేటలో గంజాయి రవాణాను అరికట్టేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు చెందిన మహిళను అతని అల్లుడు ఇన్సూరెన్స్ డబ్బుల కోసం కారుతో గుద్ది హత్య చేయడంతో కుటుంబం సభ్యులు 26 రోజులు ఉన్న పసిపిల్లతో వీధిన పడటంతో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ సిద్ధిపేటలో గంజాయి మత్తుకు జల్సాలకు అలవాటు పడిన కొందరు మానవత్వం మరిచి హత్యలు చేస్తున్నారు అని అన్నారు. డబ్బుల కోసం అతను మార్చిన అల్లుడు జైలుకు వెళ్లడంతో కుటుంబం వీధిన పడిందని అన్నారు. విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి ఆర్థికంగా చేయూతను పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందించాను అని అన్నారు. హత్య చేయడంతో నేరస్థుడు జైలుకు వెళ్లాడని ఆయన భార్య మాత్రం 21 రోజుల పసిపిల్లతో దిక్కుతోచని స్థితిలో ఉంది అని అన్నారు. నేరం చేసే వారి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది అని అతను చేసిన నేరానికి కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. ఆ కుటుంబానికి మరింత న్యాయం చేసేందుకు విషయాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేసేందుకు కృషి చేస్తా అని అన్నారు. మరోసారి నేరం చేయాలంటే భయపడేలా పోలీసులు కఠినంగా వ్యవహరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆలకుంట మహేందర్ సిద్ధిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదారి మధు యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన పాల్గొన్నారు



## ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవం



**అగ్నిధారన్యూస్ "( సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ శివారులో వెలసిన శ్రీరేణుక ఎల్లమ్మకు ఆషాఢమాసం ను పురస్కరించుకుని ఆదివారం బోనాల మహో త్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది,ముందుగా అమ్మవారికి అభిషేకం చేసి,ప్రత్యేక పూజాకార్యక్రమాలు గావించి,ఘటంను సమర్పించారు, అనంతరం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీరేణుక ఎల్లమ్మకు ఒడి బియ్యం పోసి నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు తదనంతరం డోలు వాయిద్యాలు డప్పుచప్పుళ్ల నడుమ శివసత్తుల పునకలు,పిల్లలు పెద్దలు యువకుల నృత్యాల నడుమ పురవీధులగుండా ఊరేగింపుగా వచ్చి మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించారు ఈ సందర్భంగా ఆలయ సన్నిధిలో అన్నప్రసాదా వితరణ గావించారు.

## లయన్స్ క్లబ్ విజన్ కేర్ అధ్యక్షులు గా లయన్ బుద్దార్తి సతీష్ కుమార్ ఎన్నిక



**అగ్నిధార న్యూస్ మంథని :** లయన్స్ క్లబ్ విజన్ కేర్ 2025-26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గంను లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జీ మొదటి గవర్నర్ లయన్ మోర భద్రేశం ఆధ్వర్యంలో లయన్స్ భవన్ మంచిర్యాల లో ప్రమాణస్వీకారం చేయించారు.లయన్స్ క్లబ్ విజన్ కేర్ అధ్యక్షులుగా లయన్ బుద్దార్తి సతీష్ కుమార్,కార్యదర్శిగా లయన్ అబ్దుల్ వాసే,కోశాధికారిగా లయన్ షేక్ అలీం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ విజన్ కేర్ అధ్యక్షులు లయన్ బుద్దార్తి సతీష్ కుమార్ మాట్లాడుతూ సమాజ సేవా కార్యక్రమంలో ముందుండి మంథని పరిసర గ్రామాలకు సేవా కార్యక్రమాలు అందిస్తామని తెలిపారు.మన దగ్గర ఉన్న పేదవారికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పిస్తూ ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని తెలిపారు.తమ ఎన్నికకు సహకరించిన వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పూదరి దత్తాగౌడ్ కు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మొదటి గవర్నర్ లయన్ మోర భద్రేశం మాట్లాడుతూ సేవ చేయాలనే వారికి లయన్స్ క్లబ్ మంచి వేధికగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ ఇనుగుర్తి రమేష్,లయన్ కట్కూరి సత్యనారాయణ, జోన్ చైర్మన్ లయన్ బొమ్మ బాపు రెడ్డి,రీజియన్ చైర్మన్ లయన్ దేవులపల్లి రాజయ్య,పూర్వ అధ్యక్షులు లయన్ సయ్యద్ ఇలియజ్ పాల్గొన్నారు.

## నిజాంపేట్ శ్రీ కనక దుర్గా దేవి బోనాల పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నిజాంపేట్ ప్రజలు,నాయకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ కనక దుర్గా అమ్మవారి బోనాల పండుగలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు..అనంతరం వేదపండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారి ఆశీస్సులు పొందారు.. శివశక్తుల శిగాలు, పోతురాజుల నృత్యాలు విక్షించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగకు నియోజకవర్గంలో అన్ని చోట్ల భారీ ఏర్పాట్లు జరిగాయాని కొనియాడారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవార్లనీ దర్శించుకుని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.. తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గంప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు..ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఆగంపాండు ముదిరాజ్, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, బుచ్చి రెడ్డి, యువకిరణ్ రెడ్డి, శంకర్ యాదవ్, కోలన్ మహిపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్, రాజశేఖర్, సుధాకర్ 191 అధ్యక్షులు, శ్రీహర్ష, ఉదయ్, మూర్గేష్, భూపాల్ గౌడ్, సుధాకర్ రెడ్డి, పరమేష్, రవీందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కిషోర్ రెడ్డి తో పాటు భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడ బోనాల సందర్భంగా చింతల్‌లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి ఆషాడ మాసం బోనాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో చింతల్ డివిజన్ న్యూ లాల్ బహదూర్ నగర్ లో ప్రత్యేక పూజలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న లిబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తదితర నాయకులు

## ఆషాడ బోనాల సందర్భంగా అమ్మవారి దర్శించుకున్న జిల్లా గణేష్ నేత

**కుత్బుల్లాపూర్ :** ఆషాడమాస బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న జిల్లా గణేష్ నేత శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలో గల ఎల్లమ్మ, పోచమ్మ, మహంకాలమ్మ, మరెమ్మ, నాగమ్మ దేవాలయాల్లో నిర్వహించిన ఆషాఢమాస బోనాల పండుగ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు అమ్మవారి దర్శనం చేసుకొన్న సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశిశులు మన అందరిపైన ఉండాలని అందరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉండేవిదంగా అమ్మవారి చల్లని చూపు మన అందరి పైన ఉండాలని వారు అన్నారు. మహేష్,సంగమేష్,రవీందర్, యాదగిరి శ్రీను, జనార్దన్, మల్లేష్, నాగరాజు,రవి వెంకటకృష్ణ రాజు నరేష్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

సోమవారం 21 జూలై 2025
అగ్నిధార



# ‘భళ్లాలదేవ’ నేనే చేయాల్సింది.. అందుకే ఆ పాత్ర వద్దనుకున్నా: జయసుధ తనయుడు

హైదరాబాద్: సినీ ప్రేక్షకులను విశేషంగా అలరించిన చిత్రాల్లో ‘బాహుబలి’ ఒకటి. ప్రభాస్, రానా, అనుష్క, రమ్యకృష్ణ, సత్యరాజ్, నాజర్ కీలక పాత్రల్లో రూపొందిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఎస్.ఎస్.రాజమౌళి విజువల్ వండర్‌గానూ ప్రశంసలు అందుకుంది. ఇందులో ప్రతినాయకుడు భళ్లాలదేవుడి పాత్రలో రానా నటించి మెప్పించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ పాత్ర కోసం నటి జయసుధ తనయుడు నిహార్ కపూర్‌ను కూడా చిత్ర బృందం ఎంపిక చేసిందట. రెండు, మూడు వారాల పాటు ‘బాహుబలి’ మూవీ కోసం శిక్షణ తరగతులకు కూడా హాజరైనట్లు నిహార్ తాజా ఇంటర్వ్యూలో పంచుకున్నారు. “మొదట భళ్లాల దేవుడి పాత్రను రానానే చేయాల్సింది. ఆయన డేట్స్ కుదరకపోవడం వల్ల నన్ను సంప్రదించారు. నేను ఓకే చెప్పాను. దాదాపు నాలుగు వారాలు ట్రైనింగ్ సెషన్స్‌లోనూ పాల్గొన్నా. ఆ తర్వాత ‘ఈ పాత్ర రానా చేస్తానని చెప్పారు. మీరు కాలకేయ పాత్ర చేస్తారా’ అని చిత్ర బృందం అడిగింది. నేను ఆలోచనలో పడ్డా. కాలకేయుడి పాత్రకు సంబంధించిన ఒక క్యారికేచర్ చూపించారు. పాత్ర డిజైనింగ్ ఇలా ఉంటుందని వివరించారు. ఎక్కువగా ప్రొస్థటిక్ మేకప్ వేశారు. ఇదే విషయాన్ని అమ్మ వద్ద ప్రస్తావిస్తే, ‘నీ మొదటి సినిమా ఫేస్ కూడా సరిగా కనిపించటం లేదు. బాడీ కూడా కవర్ అయిపోతోంది. ప్రేక్షకులు గుర్తించరు’ అని సలహా ఇచ్చారు. దాంతో చేయనని చెప్పా. ఆ పాత్రను నటుడు ప్రభాకర్ చేశారు. క్యారికేచర్‌తో పోలిస్తే, తెరపై ఆ పాత్ర పూర్తిగా మారిపోయింది. ఇది చిన్న విషయం కాకపోయినా ఆ పాత్ర చేయనందుకు నేనేమీ బాధపడలేదు. మొదటి నుంచి దర్శకుడు రాజమౌళినే అన్ని విషయాలు నాతో నేరుగా మాట్లాడారు. ఆ తర్వాత సరదాగా రమ్మని షూటింగ్‌కు రమ్మని పిలిస్తే, రెండుసార్లు వెళ్లాను” అని నిహార్ వివరించారు. ‘బాహుబలి’ విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా మూవీ రెండు భాగాలను కలిపి ‘బాహుబలి: ది ఎపిక్’ పేరుతో ఒకే సినిమాగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులు మొదలయ్యాయి. అక్టోబరు 31న ‘బాహుబలి: ది ఎపిక్’ను విడుదల చేయనున్నారు.

# కనీసం వాటర్ బాటిల్ పట్టుకెళ్లనివ్వండి



ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో థియేటర్ల పరిస్థితి దారుణంగా ఉంది. ఎంతో బాగుందనే టాక్ వస్తే తప్పితే కొత్త సినిమా చూసేందుకు జనాలు థియేటర్లకు వెళ్లట్లేదు. అయితే ఇలా జరగడానికి మరో కారణం కూడా ఉంది. ఇప్పుడు టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్‌కి అలాంటి అనుభవమే ఎదురైంది. ఈ మేరకు ట్వీట్ చేయడంతో సదరు విషయం కాస్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మిగతా చోట్ల ఏమో గానీ తెలుగు రాష్ట్రాల్లోని దాదాపు చాలా థియేటర్లలో పాప్ కార్న్, కూల్ డ్రింక్స్ రేట్లు కళ్లు చెదిరేలా ఉంటాయి. తాజాగా ఓ సినిమా చూసేందుకు థియేటర్‌కి వెళ్లిన నిఖిల్ కూడా తినుబండరాల ధరలు చూసి షాకయ్యాడు. తను కొన్న టికెట్ రేటు కంటే వీటికే ఎక్కువ ఖర్చు పెట్టాల్సి వచ్చిందని ట్విటర్‌లో చెప్పుకొచ్చాడు. కనీసం వాటర్ బాటిల్ పట్టుకుని వెళ్లేందుకైనా అనుమతించాలని రిక్వెస్ట్ చేశాడు. ఈ విషయంలో డిస్ట్రిబ్యూషన్ సర్కిల్ కాస్త దృష్టి పెడితే బాగుంటుందని, అప్పుడే జనాలు థియేటర్లకు వస్తారని అన్నాడు. కొన్నిరోజుల ముందు నిర్మాత నాగవంశీ కూడా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఇదే విషయమై తన అనుభవాన్ని బయటపెట్టారు. తలో రెండు పాప్ కార్న్, కూల్ డ్రింక్స్ ఏకంగా రూ.1000కి పైనే అయ్యాయని అన్నారు. దీంతో ఇప్పుడీ విషయం మరోసారి చర్చనీయాంశమైంది. ప్రస్తుతం టాలీవుడ్ నిర్మాతలు.. జనాలు థియేటర్లకు రావట్లేదని తెగ బాధపడిపోతున్నారు. అయితే కంటెంట్ విషయంలో దృష్టి పెట్టడంతో పాటు వీటి రేట్లు కూడా అందుబాటులో ఉంటేనే జనాలు కాస్తోకూస్తో రావడానికి ఆసక్తి చూపిస్తారు. లేదంటే మాత్రం పూర్తిగా ఓటీటీలకు అలవాటు పడిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదు.



# రాహుల్ సిప్లిగంజ్‌కు తెలంగాణ ప్రభుత్వం కోటి రూపాయల బహుమతి

గోల్డెన్ గ్లోబ్ అవార్డు విన్నర్ తెలంగాణ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు తెలంగాణ ప్రభుత్వం కోటి రూపాయల నగదు బహుమతిని ప్రకటించింది. హైదరాబాద్ బోనాల పండుగ సందర్భంగా ఈ ప్రకటనను విడుదల చేసింది. ‘నాటు నాటు’ పాటకు ఆస్కార్ అవార్డు వచ్చిన అనంతరం ఈ పాట పాడిన రాహుల్ సిప్లిగంజ్‌పై పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. తాజాగా అతడు తెలంగాణ పాటలను ప్రోత్సహిస్తున్న సందర్భంగా ఈ నగదుని ప్రకటించింది ప్రభుత్వం.



# రావణుడిగా మా నాన్నను తప్ప ఎవరినీ ఊహించుకోలేను

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప అని అందరికీ తెలుసు. ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్ వంటి భారీ తారాగణంతో ఈ సినిమా తీశాడు. అందులో తనే కన్నప్ప పాత్రను పోషించాడు. మహాభారత్ సీరియల్ డైరెక్ట్ చేసిన ముకేశ్ కుమార్ ఈ చిత్రాన్ని అందంగా తెరకెక్కించాడు. జూన్ 27న విడుదలైన ఈ మూవీకి పాజిటివ్ రెస్పాన్స్ లభించింది. ఇటీవల రాష్ట్రపతి భవన్‌లోనూ ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. అయితే విష్ణు.. కన్నప్ప కంటే ముందు రామాయణాన్ని వెండితెరపై ఆవిష్కరించాలని ప్రయత్నించాడట! తాజాగా ఓ ఇంటర్వ్యూలో విష్ణు మంచు మాట్లాడుతూ.. రావణుడి పుట్టుక నుంచి చావు వరకు ఏమేం జరిగిందనే కథంతా నా దగ్గరుంది. దీనిపై సినిమా తీయాలని నేను గతంలోనే అనుకు న్నాను. ఈ ప్రాజెక్టులో సూర్య రాముడిగా నటిస్తే బాగుంటుందను కున్నాను. ఇదే విషయం గురించి మాట్లాడేందుకు 2009లో సూర్యను కూడా సంప్రదిం చాను. రాఘవేంద్రరావును డైరెక్టర్‌గా అనుకున్నాను. అయితే రాఘవేంద్రరావుకు నేను హనుమంతుడి రోల్ చేయడం ఇష్టం లేదు. ఇంద్రజిత్తుడి పాత్ర చేస్తే బాగుంటుందన్నారు. రావణుడి పాత్ర మా నాన్న పోషించాల్సింది. స్క్రిప్టు.. డైలాగులు అన్నీ పూర్తయ్యాయి, కానీ బడ్జెట్ సమస్య వల్ల సినిమా పట్టాలెక్కలేదు. భవిష్యత్తులో రామాయణ మూవీ చేస్తానో, లేదో కూడా తెలీదు! ఒకవేళ చేయాల్సి వస్తే మాత్రం రాముడిగా మళ్లీ సూర్యనే ఎంపిక చేసుకుంటాను. సీతగా ఆలియాభట్‌ను సెలక్ట్ చేస్తాను. రావణుడిగా మా నాన్నను కాకుండా ఎవరినీ ఊహించుకోలేను. హనుమంతుడి పాత్ర నేనే చేస్తాను. ఇంద్రజిత్తుగా సూర్య సోదరుడు కార్తీ, లక్ష్మణుడిగా కళ్యాణ్ రామ్, జటాయువుగా సత్యరాజ్ చేస్తే బాగుంటుంది అని విష్ణు చెప్పుకొచ్చాడు.

**భారీ బడ్జెట్‌తో బాలీవుడ్‌లో రామాయణ**

ప్రస్తుతం బాలీవుడ్‌లో రామాయణ సినిమా తెరకెక్కుతోంది. నితేశ్ తివారి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా నటిస్తున్నారు. యష్ రావణుడిగా కనిపించనున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ కోసం దాదాపు రూ.4000 కోట్లు ఖర్చు చేస్తున్నారు. దీంతో భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఖరీదైన చిత్రంగా రామాయణ నిలిచింది. ఈ మూవీ మొదటి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి రిలీజ్ చేయనున్నారు.



# పవన్ సినిమాలో రాశీ ఖన్నా?

టాలీవుడ్‌లో దశాబ్దకాలంగా తనదైన ముద్ర వేసుకున్న కథానాయిక రాశీ ఖన్నాకు ఎట్టకేలకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన నటించే అవకాశం దక్కించుకుంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ సినిమాలో ఇప్పటికే శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా.. మరో కథానాయికగా రాశీ ఖన్నా ఎంపికైనట్లు సమాచారం. అయితే ఇప్పటికే రాశీ షూటింగ్ సెట్‌లో అడుగు పెట్టి, పవన్ కళ్యాణ్‌తో కలిసి కీలక సన్నివేశాల్లో పాల్గొంటున్నారని సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ‘గబ్బర్ సింగ్’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత పవన్ కళ్యాణ్–హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో ‘ఉస్తాద్ భగత్ సింగ్’పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com